


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం 2 అక్టోబరు 2025 పేజీలు 8





సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అమ్మవారి పూజలో ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: దసరా నవరాత్రుల పర్వదినాల్లో భాగంగా వేమూరు మండలంలోని ధర్మాపురంలో ఉన్న భువనేశ్వరి అమ్మవారి దేవాలయం మరియు వేమూరు శివాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమాలలో బుధవారం వేమూరు శాసన సభ్యులు,మాజీ మంత్రివర్యులు, నక్కా ఆనందబాబు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని అప్పుడే సమాజం సుఖశాంతులతో ఉంటుందని ఆకాంక్షించారు. నాయకులు, కార్యకర్తలు,అభిమానులు మరియు





అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు పొందాలని శాసనసభ్యులు పిలుపునిచ్చారు. దసరా నవరాత్రుల సందర్భంగా నిర్వహించే ఈ పూజా కార్యక్రమాలు భక్తి, శ్రద్ధలతో సాగి ప్రాంత ప్రజలకు శాంతి,శుభం,సమృద్ధి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కదిరి పార్థసారథిని కలిసిన చాంద్‌బాషా

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండలంలోని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరిపార్థసారధిని పామూరు పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్, వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ చాంద్ బాషా(సెంట్రింగ్ బుజ్జి)కలిసి ఈనెల 6వతేది సోమవారం జరగనున్న తనకుమారుడు మహమ్మద్ హుస్సేన్ వివాహానికి తప్పనిసరిగా వచ్చి వధూవరులను ఆశీర్వదించాలని తెలిపి వివాహ ఆహ్వానపత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కదిరి పార్థసారధి,సెంట్రింగ్ చాంద్ బాషా, నాయబ్ రసూల్, పలువురు పాల్గొన్నారు.



## శనీశ్వరాలయంలో హెూమాలు

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నర్సింగ్ గ్రామంలో వెలిసి ఉన్న రామలింగరూప సనీశ్వరం లో శనివారం దంపతులచే హెూమాలు అభిషేకాలు నవగ్రహ చుట్టూ ప్రదక్షిణ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకులు రామయ్య ఆధ్వర్యంలో చేపట్టారు. గంగా పార్వతి దేవిని పూలమాలతో ప్రత్యేకంగా అలంకరణ చేపట్టినట్టు రామయ్య తెలిపారు.

## జిఎస్టీ 2.0తో ప్రతి కుటుంబానికి మేలు



కనిగిరి, మేజర్‌న్యూస్: జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా ప్రతి మధ్యతరగతి కుటుంబానికి ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుతుందని శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం కనిగిరి పురపాలకసంఘము పరిధిలో రైతు బజారులో జీఎస్టీ 2.0 కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకున్న జీఎస్టీ సంస్కరణల వల్ల అన్ని వర్గాల ప్రజలకు ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు, వ్యాపారస్తులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0పై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జీఎస్టీ 2.0 "సూపర్ జీఎస్టీ. సూపర్ సేవింగ్స్" అవగాహన కరపత్రాలను డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి, ప్రజాప్రతినిధులు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్ ,యువత అధ్యక్షులు అచ్చాల రవి ,కొలిపర్తి మారుతి కుమార్ ,షేక్ షరీఫ్ ,అంజి నాయుడు ,బారా ఇమామ్ ,నజీముద్దీన్ ,మునిసిపల్ సిబ్బంది, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వృద్ధులదినోత్సవ వేడుకలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో ఎన్జీవో హెూమ్ ఆవరణలో బుధవారం వరల్డ్ సీనియర్ సిటి జన్స్ సభ నిర్వహించారు. సందర్భం గా సీనియర్ సిటి జన్స్ ఎదుర్కొంటున్న సంఘ టనలు సమస్యలు గూర్చి ముందుగా వారు చర్చించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ 15 మందికి సన్మానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్, బావ పూరి రియల్ ఎస్టేట్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



## వృద్ధులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పెన్షన్ పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని 12వ వార్డు వెంగళ విహార్ చర్చ్ దగ్గర నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో బుధవారం బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ అందజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంధ్రేయ,వార్డు ప్రెసిడెంట్ వసుమర్తి యోనా, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్ధని అలంకరణలో వాసవి అమ్మ

అద్దంకి మేజర్‌న్యూస్:శ్రీ చక్ర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శరన్నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా 10వ రోజు బుధవారం అమ్మవారినీ మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులు ఎటువంటి సౌకర్యం కలగకుండా పాలకమండలి అధ్యక్షులు ఊటుకూరి రామకోటేశ్వర రావు, కార్యనిర్వహక అధ్యక్షులు చిన్ని లక్ష్మీ శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి అర్మపల్లి హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పోకూరి శ్రీనివాసరావు, కోశాధికారి నేరళ్ల శ్రీనివాసరావు, మరియు పాలక వర్గం సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





## మహిషాసురమర్ధనిగా అమ్మవారికి పూజలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం శ్రీ రామకృష్ణ సేవా సమితిలో శరన్నవరాత్రుల పూజలు 10 వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అర్చక స్వామి వాసుదేవశాస్త్రి ఆధ్వర్యంలో హైవెండు హైస్కూల్ అధినేత పెదమల్లు ఉదయచంద్రరావు సుజాత దంపతులు అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరావు,పెనుమెత్స బాపిరాజు, పార్వతమ్మ,స్వామి,లక్ష్మీ సత్యవతి, వెంకటేశ్వర్లు,పార్వతి, మణి,ఆలపాటి సాంబశివరావు, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# శ్రీ మహిషాసురమర్ధనిగా వాసవి అమ్మవారు

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: దసరా ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరాయి. స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వాసవి అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా,శ్రీ పార్వతి అమ్మవారు కూడా శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి పూజలోఆత్మూరి వెంకటసుబ్బారావు.. లక్ష్మీ సుజాత ముద్దుల లక్ష్మీనారాయణ, శిరీష,తాడిపర్తి రామచంద్ర రావు..రాధా రుక్మిణి, కూర్మాల మురళీకృష్ణ.. హరణీకుమారి, మద్దుల శ్రీనివాసరావు.. మాధురి,నాళం సురేష్ విజయ, కృష్ణకుమారి,నందిపాటి నాగ పున్నారావు..కృష్ణలత, బెల్లంకొండ వెంకట పున్నారావు.. వసుంధర, తుంపూడి సాంబశివ వీర వెంకట శ్రీనివాసరావు, మోహన కుమారి, ఊటుకూరి వెంకట ప్రవీణ్,





శ్రావ్య,అమర చైతన్య అజయ్ కుమార్, శ్రీదివ్య,ఆత్మూరి సురేష్ కుమార్..పద్మజ దంపతులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. రాత్రి గం 7లకు నాట్యాచార్యులు బాడిగ అనిల్ కృష్ణ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ మంజీర కూచిపూడి నృత్య కళానిలయం గుంటూరు వారి శిష్య బృందం చే కూచిపూడి నృత్యం భరతనాట్య ప్రదర్శన నిర్వహించారు. అనంతరం భట్టిప్రోలు అద్దేపల్లి ఆర్యవైశ్య మహిళా సంఘం వారిచే ముత్తయిదువులకు అమ్మవారి పసుపు కుంకుమ పూలు పండ్లు గాజులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమాలను తూనుగుంట్ల నాగ సుధారాణి సూర్యప్రభ బొమ్మిశెట్టి శ్రీవాణి తదితరులు నిర్వహించారు. బతుకమ్మ పూజలను మాటూరి వెంకట నాగ స్వరూప రాణి,మాటూరు గృహలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. లక్కీ డీప్ ఫ్రైజేను వీనస్ హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రోప్రైటర్ నాలం అరుణ,వెలుగురి చరణ్ కుమార్ కీర్తన తదితరులు స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమాలను దేవస్థానం అధ్యక్షులు తూనుగుంట్ల సాయిబాబా, కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర,కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు,మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.



## కిరాణా దుకాణాల్లో ఎస్సై తనిఖీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కిరాణా అండ్ ఫ్రాన్సి దుకాణాల్లో అనుమానాస్పద కాకర్స అమ్మకపు దుకాణాలను బుధవారం ఎస్సై కె.మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ మహెూత్సవంలో బానసంచ అమ్మకాలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకుంటామని గ్రామాల్లో అనుమతులు లేకుండా కాకర్స్ అమ్మ కూడదని తెలియజేశారు. దసరా పండుగ ఒక సంబరంగా సంతోషంగా గడపాలని ఎవరికీ హాని కలిగించకుండా మెలగాలని మండల ప్రజలకు తెలియజేశారు.



# పారిశుధ్య కార్మికులు ఆత్మగౌరవంతో జీవించాలి

**కార్మికుల ఆరోగ్య భద్రతకు తొలి ప్రాధాన్యత, త్వరలో ఇన్సూరెన్స్ సదుపాయం**

**రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి**

**జడ్పీ ఆవరణలో 'సఫాయి మిత్ర సురక్ష సివిర్' ప్రత్యేక మెగా వైద్య శిబిరం**

**పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్యం, పరీక్షలు, మందులు**

**కార్మికులకు యూనిఫాం, పిపిఈ కిట్లులను ఎమ్మెల్యే బీఎన్, కలెక్టర్‌తో కలిసి పంపిణీ**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. 'స్వచ్ఛతా హి సేవా - 2025' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న పరిశు ధ్ద్య కార్మికులకు బుధవారం ఒంగోలు పాత జడ్పీ సమావేశ మంది రంలో పంచాయతీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'సఫాయి మిత్ర సురక్ష సివిర్ ప్రత్యేక మెగా వైద్య శిబిరం కలెక్టర్ పి.రాజాబాబు, సంతనూతల పాడు శాసనసభ్యులు బి.ఎన్ విజయ కుమార్‌తో కలిసి మంత్రి ప్రారంభిం చారు. మంత్రి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెడుతున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. పారిశుధ్య కార్మికులను ఆయా పంచాయ తీల కార్యదర్శులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి వైద్య పరీక్షలు చేయించేలా ఆదేశాలు జారీ చేస్తామన్నారు. ప్రస్తుతం మునిసిపాలిటీలలో పారిశుధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులతో సమానంగా గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు కూడా ఇన్సూరెన్స్ కల్పించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు.





ప్రభుత్వం అందిస్తున్న పి.పి.ఈ కిట్లను సక్రమంగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారి శుధ్య కార్మికులు ఆత్మస్థైర్యంతో, ఆత్మ గౌరవంతో జీవిం చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బిఎన్ మాట్లాడుతూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికులకు జీతాల చెల్లింపులో జాప్యం లేకుండా చూస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎం. వెంకటేశ్వరరావు, జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ బాల శంకరరావు, డీ.ఎం.హెచ్.ఓ వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.లక్ష్మా నాయక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సూపర్ జీఎస్టీపై ప్రజల్లో అవగాహన పెరగాలి

**వస్తు సేవల పన్ను తగ్గింపు ఫలాలు ప్రజలకు చేరువ కావాలి**

**'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్' అవగాహన సదస్సులో మంత్రి డాక్టర్ స్వామి**

**బీసీకాలనీలో ఎమ్మెల్యే బీఎన్, కలెక్టర్‌తో కలిసి ఫింఛన్లు పంపిణీ**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన వస్తుసేవల పన్ను తగ్గింపు ఫలాలు ప్రజలకు అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి, కలెక్టర్ పి రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్‌లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయులు, జిల్లా కలెక్టర్ రాజాబాబు, శాసన సభ్యులు విజయకుమార్‌లతో కలసి కిరాణా షాపును సందర్శించి జిఎస్టి 2.0లో భాగంగా వస్తుసేవల పన్ను తగ్గింపు విధానాన్ని పరిశీలించారు. అనంతరం సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్‌లో భాగంగా చేపట్టిన ట్రాక్టర్స్ ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం బిసి కాలనీని సందర్శించి ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రధానమంత్రి పేదప్రజల సంక్షేమం కోసం 5 స్లాబులుగా ఉండే జిఎస్టిని రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందన్నారు. జిఎస్టి తగ్గింపు వలన వల్ల రాష్ట్రానికి సుమారు 8 వేల కోట్ల రూ.లు ఆదాయం తగ్గుతున్నప్పటికీ, ప్రతి కుటుంబానికి 10 నుండి 15 శాతం సొమ్ము ఆదా అవుతుందన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులున్నా తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుచున్నదన్నారు. జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ఎందుకు చేపట్టడం జరిగిదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. సంతనూతలపాడు శాసన సభ్యులు బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వరరావు,







ఒంగోలు ఇంచార్జి ఆర్డీఓ కళావతి, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాసరావు, సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, ఎస్సి కార్పోరేషన్ ఈడి అర్జున్ నాయక్, ఎపిఎంఐపి పిడి శ్రీనివాస రావు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# డ్రోన్ శిక్షణతో భవిష్యత్తు మీదే

**ఇంకొల్లులో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం**

**రూ.1.10 కోట్ల సీసీ రోడ్డు ప్రారంభోత్సవం - రూ.1.68 కోట్ల సీసీ రోడ్లు డ్రెయిన్లు శంకుస్థాపన**

**ట్రాక్టర్‌పై జిఎస్టీ అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

పర్చూరు, మేజర్‌న్యూస్: రానున్న రోజుల్లో భవిష్యత్తు డ్రోన్ పై ఆధారపడి ఉంటుందని, ప్రతి ఒక్కరు డ్రోన్ శిక్షణ పొందాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. బుధవారం ఇంకొల్లు మండల కేంద్రంలో మారుతి ఐటిఐ కాలేజీలో డ్రోన్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. తొలుత ఇంకొల్లులో ఎమ్మెల్యే ఏలూరి కి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఇంకొల్లులో రూ.1.10 కోట్లతో నిర్మించిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు. అనంతరం రూ.1.68 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు . అనంతరం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నూతన జీఎస్టీ సంస్కరణలతో ట్రాక్టర్ల ధరలు తగ్గింపు సందర్భంగా ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి ఇంకొల్లు పట్టణంలో ట్రాక్టర్ నడిపారు. అనంతరం ఇంకొల్లు లో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఇంకొల్లు డ్రోన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ప్రస్తుతం ప్రతి పరిశ్రమకు మానవ వనరుల కొరత ఉందన్నారు. డ్రోన్ శిక్షణ పొందాలంటే గతంలో విజయవాడ హైదరాబాదు వంటి నగరాలకు వెళ్ళవలసి వచ్చేది. కానీ ఇప్పుడు ఇంకొల్లులోనే ఆ అరుదైన అవకాశం లభించిందన్నారు. ఈ ప్రాంతంలో డ్రోన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయడం, ఇక్కడ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే మంచి ఆలోచన కలిగిన వ్యక్తి శ్రీనివాస రావు అని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. విద్యార్థులు చిన్న ఉద్యోగం అయిన అందులో పని నేర్చుకుంటే మంచి అనుభవం సంపాదిస్తారని, చిన్న అవకాశలను కూడా వదులుకోవద్దని ఎమ్మెల్యే ఏలూరి విద్యార్థులకు సూచించారు. డ్రోన్ వినియోగం పెరుగుదల భారతదేశంలో ప్రధానంగా వ్యవసాయ, పారిశ్రామిక, భద్రతా రంగాల్లో డ్రోన్ల వినియోగం వేగంగా పెరుగుతోందన్నారు. రైతులకు కార్మికులు అందుబాటులో లేకపోవడం వల్ల మానవ వనరుల కొరతను అధిగమించటానికి వ్యవసాయ రంగంలో డ్రోన్లు ఎంతగానో ఉపయోగపడుతున్నాయన్నారు. శిక్షణ పొందిన యువతకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగ అవకాశాలకు లభిస్తాయన్నారు. డ్రోన్ శిక్షణ కేంద్రాలు అనేకం ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో విస్తరిస్తున్నాయన్నారు.









# శ్రీ మహిషాసురమర్ధనిగా పార్వతిదేవి

## షోడషోపచార హారతులతో కరుణించిన వాసవి అమ్మ

## మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల విశేష పూజలు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: దసరా దేవీ నవరాత్రులు సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో అమ్మవారి విశేష పూజా కార్యక్రమాలు పదో రోజు బుధవారం నిత్యపూజలు అలంకారాలతో అత్యంత వైభవంగా జరిగాయి. అమ్మవారు శ్రీ మహిషాసురమర్ధనిగా భక్తులకు దర్శనమిచ్చారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి, పార్వతిదేవి అమ్మవారిని విశేష పూజలు నిర్వహించారు. క్షేత్రంలో కొలువైవున్న వాసవి అమ్మవారికి శిద్దా లక్ష్మి పద్మావతి ఆధ్వర్యంలో 16 హారతులు ఏక హారతి, పంచ హారతి, నవరత్న హారతి, స్వర్ణ, రజిత, వజ్ర, గజ హారతి, మయూరి, కెంపు, సింహ, పగడ, ముత్యాల, పుష్పాల, కుంభ హారతి, అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. గురువారం విజయదశమి సందర్భంగా ఉదయం అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరి అలంకరణ, సాయంత్రం శ్రీ కన్యకాపరమేశ్వరి అలంకరణ, సాయంత్రం క్షేత్రంలో కొలువైవున్న ఉత్సవమూర్తుల పార్వేట వేడుకలు, శమీ పూజ నిర్వహిస్తున్నట్లు అర్చకులు హరివెంకట కుమారాచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో శిద్దా పాండురంగారావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సాయిబాబా దంపతులు, కొణిజేటి సువర్ణ, గాదం శెట్టి లక్ష్మి, చలువాది మాధవి, కూరపాటి ధనలక్ష్మి, దాట్ల సువర్చల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విజయదశమి పర్వదినం సందర్భంగా మాజీమంత్రి శిద్దా రాఘవరావు రాష్ట్ర ప్రజలకు, ప్రకాశం జిల్లావాసులకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లోక కంఠకుడైన మహిషాసురుడిని జగన్మాత సంహరించినందుకు, దుష్ట శక్తులపై దైవ శక్తుల విజయానికి ప్రతీకగా పండుగ జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. చెడుపైన విజయంగా విజయదశమి పండగ అని, జగజ్జనని ఆశీస్సులు మీకు మీ కుటుంబాలకు ఉండాలనిఅమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## త్రిపురాంతకంలో మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు పూజలు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: శ్రీ దేవీ నవరాత్రుల సందర్భంగా త్రిపురాంతకంలోని శ్రీ చక్రసహిత శ్రీమత్ బాలత్రిపురసుందరిదేవి అమ్మవారిని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, సతీమణి లక్ష్మీ పద్మావతి దంపతులు బుధవా రం దర్శించుకున్నారు. ముందుగా శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులతో కలసి త్రిపురాంతకం శివాల యంలోని త్రిపురాంతకేశ్వరస్వామిని దర్శించుకొని అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం త్రిపురసుందరి ఆలయంలో అభిషేకం, కుంకు మార్చన జరిపించారు. ఆలయ అధికారులు శిద్దా రాఘవరావు దంపతులకు, మన్యం ఫణికుమార్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. తీర్థ ప్రసాదాలతో పాటు వేదఆశీర్వచనాలు, అమ్మవారి శేష వస్త్రాలు అందజేశారు.




## ఎంపి మాగుంట ప్రత్యేక పూజలు

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: శ్రీ దేవీ నవరాత్రులు సందర్భంగా కొత్తపట్నం బస్టాండు సెంటర్‌లో శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, తాతా ప్రసాద్, కొటారి నాగేశ్వరరావు, ఆలయ చైర్మన్ తిరుపతిరావు, ఈవో శ్రీనివాస రావులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### మరో ఏడాది పొడిగింపుపై లోక్‌సభ స్పీకర్ ఉత్తర్వులు జారీ

ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని గృహ, పట్టణ వ్యవహారాల పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా పదవీ కాలాన్ని మరో ఏడాది 2025 - 26 వరకు పొడిగిస్తూ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ఉత్తర్వులు జారీ చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు.








సూర్యకు వార్షికోత్సవ శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి,
నేటిదినపత్రిక సూర్య
తెలుగు దినపత్రిక
19వ వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి,
జర్నలిస్టు మిత్రులకు, ప్రజలకు శుభాభినందనలు...
టిడిపి నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
మన్నేపల్లి శ్రీనివాసులు
మండల టిడిపి ప్రధాన కార్యదర్శి,
సి.ఎస్.పురం మండలం
మన్నేపల్లి కార్తీక్
టిడిపి యువనేత, పంచాయితీ మెంబర్
సి.ఎస్.పురం


అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు, విజయదశమి శుభాకాంక్షలు
నేటిదినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక 19వ వార్షికోత్సవం
సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు
19 YEAR ANNIVERSARY
డా॥ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి
మండల పశువైద్య సిబ్బంది
సి.యస్.పురం (మం), ప్రకాశం జిల్లా
డాక్టర్ రమేష్
పశుసంవర్థక సహాయ
సంచాలకులు, సి.యస్.పురం
డాక్టర్ షేక్ మునీర్
పశువైద్యాధికారి, అంబవరం


సూర్య 19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి
నేటిదినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక
19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు
డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి గారు
శాసనసభ్యులు, కనిగిరి నియోజకవర్గం
షేక్ రేష్మ
కె.జి.బి.వి. ప్రిన్సిపాల్ & సిబ్బంది
కస్తూర్భా గాంధీ విద్యాలయం - సి.ఎస్.పురం


సూర్య
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
అధికారులకు, ప్రజా ప్రతినిధులకు,
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, మండల ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
అక్షర సత్యాలతో, అభ్యుదయ భావాలతో,
దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధివైపు
అడుగులు వేస్తున్న నిత్యాన్వేషి
నేటిదినపత్రిక సూర్య తెలుగు దినపత్రిక
19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు
శ్రీ రాజాబాబు గారు
కలెక్టర్ మరియు డిస్ట్రిక్ మెజిస్ట్రేట్,
ప్రకాశం జిల్లా
ఏ. తిరుమలరావు
మండల వ్యవసాయ అధికారి
ముండ్లమూరు
టి. చిన్న అంకబాబు
ట్రాన్స్‌కో ఏ.ఈ.
ముండ్లమూరు
ఆవుల సునీత
కె.జి.బి.వి., ప్రిన్సిపల్,
ముండ్లమూరు
బి. పూర్ణచంద్
ఎన్.ఎస్.పి. డి.ఈ.
ముండ్లమూరు


సూర్య కు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ప్రజా సమస్యల పరిష్కారానికి అక్షర సమరం చేస్తూ
ప్రజల పక్షాన నిలిచి అశేష పాఠకుల మన్ననలను పొందుతున్న
నేటిదినపత్రిక సూర్య వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు శుభాకాంక్షలు
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, జిల్లా ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
ముత్యాల భారతి నారాయణ రెడ్డి
సర్పంచ్, అయ్యలూరివారిపల్లి, సి.యస్.పురం (మం)
వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం, మేజర్‌న్యూస్: దసరా పండగ సందర్భంగా ప్రజలు, నేతలు, కార్యకర్తలు, హింధుబంధువులకు విజయయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు బీజేపీ నేత, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్, ఏలూరి రాంచంద్రారెడ్డి ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. శుభప్రదమైన విజయదశమి.. చెడుపై మంచిది సాధించిన విజయానికి ప్రతీక. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సానుకూలత తీసుకురావాలని, శాంతి, సమృద్ధి, సౌభ్రాతృత్వం పెంపొందించాలన్నదే దసరా సందేశం అని పేర్కొన్నారు. అలాగే దసరా పండుగలో శక్తి ఆరాధనకు ఉన్న ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ, తొమ్మిది రోజులు అమ్మవారి తొమ్మిది అవతారాలను భక్తులు దర్శించుకుంటారని, ఇది భారతీయ సాంప్రదాయంలో ఎంతో ప్రత్యేకమైన అంశమని పేర్కొన్నారు. దేవతా శక్తులను ఆరాధించే ఈ దసరా పర్వదినం, మనల్ని సానుకూల దిశలో నడిపించాలని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిలషించారు.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగడం నిషేధం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం శివారు ప్రాంతాల్లోని బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపిన డి.ఎస్.పి నాగరాజు, సిఐ సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని ముందస్తుగా మందు బాబులకు అవగాహన కల్పించిన పోలీసులు బహిరంగ ప్రదేశాల్లో ఉన్న మందు సీసాలను మున్సిపల్ సిబ్బందిచే సీసాలను తొలగించారు

## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు: ఎస్ఐ




పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరిలోనూ దసరా సంతోషాన్ని నింపాలని ఎస్ఐ సంపత్ కుమార్ పేర్కొన్నారు. దసరా నేపథ్యంలో మండల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచికి విజయానికి ప్రతీకగా చేసుకునే దసరా పండగలో అందరి జీవితాల్లోనూ కొత్త వెలుగు నింపాలని కోరారు. శాంతియుత సమాజం కోసం అందరూ కృషి చేయాలని ఆయన కోరారు.

## పేకాటరాయుళ్లు అరెస్ట్



ఉలవపాడు మేజర్ న్యూస్ స్థానిక ఎస్ఐ అంకమ్మకు రాబడిన సమాచారం మేరకు మండలంలోని బద్దిపూడి గ్రామంలో పేకాట శిబిరంపై బుధవారం తెల్లవారుజామున పోలీస్ సిబ్బందితో దాడి చేశారు. 6 మందిని అరెస్టు చేసి వారి వద్దనున్న 7130 నగదును స్వాధీనం పరుచుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అద్దంకి వరప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కందుల

పొదిలి మేజర్ న్యూస్: టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మామ అద్దంకి వరప్రసాద్ మరణ వార్త తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను బుధవారంమార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి నాయకులతో కలిసి వెళ్లి పరామర్శించారు. పరా మర్శించిన వారిలో పొదిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమాంసాహెబ్, టి ఎస్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా, తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మీగడ ఈశ్వర రెడ్డి, స్వామి రాజా తదితరులు ఉన్నారు.

## ప్రసాద్‌రావు దంపతులను ఘనంగా సత్కరించిన
# పారిశ్రామికవేత్త శిద్దా సూర్యప్రకాష్‌రావు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఒంగోలు మౌర్య గ్రాండ్ నందు బుధవారం జరిగిన అభినందన కార్యక్రమంలో ఒంగోలు ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేసే పదవీ విరమణ అయిన సంతనూతలపాడుకు చెందిన వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి. నాగేంద్ర ప్రసాద్ రావు, నాగమణి దంపతులను ప్రముఖ పారిశ్రామిక వేత్త వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ శిద్దా సూర్య ప్రకాష్ రావు, ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు, ప్రముఖ పారిశ్రామికవేత్త చలువాది బదిరి నారాయణ తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గాదంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. వేమూరి నాగేంద్ర ప్రసాద్ రావు సెప్టెంబర్ 30వ తేదీన ఒంగోలు ఆర్టీసీ డిపోలో కండక్టర్ గా పదవీ విరమణ అయ్యారు. ప్రసాద్ రావు విధుల పట్ల అంకితభావంతో క్రమశిక్షణకు మారుపేరుగా నీతికి నిజాయితీగా పనిచేశారని ఒంగోలు ఆర్టీసీ డిపో మేనేజర్ ఘట్టమనేని శ్రీనివాసరావు తన ప్రసంగంలో పేర్కొన్నారు. 36 సంవత్సరాలు పాటు ప్రసాద్ రావు కండక్టర్‌గా పనిచేశారు. ప్రసాద్ రావు వాసవి క్లబ్బులు అభ్యున్నతకు నిరంతరం సేవలు అందించారని ప్రముఖ పారిశ్రామిక వేత్త శిద్దా సూర్య ప్రకాష్ రావు తన ప్రసంగంలో పేర్కొన్నారు. ప్రసాద్ రావు ఏ రంగంలోనైనా విధుల పట్ల క్రమశిక్షణకు మారుపేరని శిద్దా వెల్లడించారు. ఈ సందర్భంగా వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, నాగమణి దంపతులను ఆర్టీసీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ఆర్యవైశ్య నాయకులు, ప్రసాదరావు మిత్రబృందం, వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ప్రసాద్ రావు కుమారుడు అఖిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను ప్రసాద్ రావు కట్ చేశారు. వాసవి క్లబ్బులు పట్ల ప్రసాదరావు చేసిన సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఉపాస్ హాస్పిటల్ డైరెక్టర్, వైద్యులు చావల ప్రకాష్, ఒంగోలు మోడ్రన్ కంటి హాస్పిటల్ డైరెక్టర్ కంటి వైద్య నిపుణులు మారం వెంకటరమణారెడ్డి, ఆహాపా అధ్యక్షులు కూరపాటి సత్యనారాయణ, జిల్లా ఆర్యవైశ్య నాయకులు పబ్బిశెట్టి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ. దుంపా చెంచి రెడ్డి, జడ్పిటిసి దుంపా రమణమ్మ, వాసవి క్లబ్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ కొంజేటి సురేష్ బాబు, ఎన్ఎంయు. జిల్లా మాజీ కార్యదర్శి ఎస్పి రావు, మాజీ సొసైటీ అధ్యక్షులు దుంపా యల్లమందా రెడ్డి, వాసవి క్లబ్ వైస్ గవర్నర్ అమరా వేణు, వాసవి క్లబ్ ఐఇసి. ప్రతినిధులు కె. హరిప్రసాద్, జి. బ్రహ్మానందం, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు జిఎల్‌ప్రసాదరావు, ఏ.సత్యనారాయణ, సిహెచ్.సత్యనారాయణ, టీవీ రంగస్వామి, పవన్ కుమార్, శ్రీనివాసరావు, సాయికుమార్, ఒంగోలు ఆర్టీసీడిపో సూపరిం టెండెంట్ ఎల్.కోటేశ్వరరావు, ఒంగోలు ఏపీఎస్ ఆర్టీసీ ఆర్ఎంకార్యాలయ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎన్ ఎం యు. ఉద్యోగ సంఘ నాయకులు ప్రసాదరావు, శివ, శ్రీనివాసరావు, సంతనూతలపాడు మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పబ్లిశెట్టి శ్రీనివాసరావు, జిల్లా ఆర్యవైశ్య సంఘం సహాయ కార్యదర్శిలు జి.శరత్ బాబు, చక్కా సుబ్బరాయుడు, చీమకుర్తి విద్యానికేతన్ హై స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర, విద్యావేత్తలు కోదాటి కోటేశ్వరరావు, ఆంజనేయులు, సంతనూతలపాడు ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు వేమా.మల్లేశ్వరరావు, సెక్రెటరీ పబ్బి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే టిడిపి లక్ష్యం

### దాదిరెడ్డిపల్లి సచివాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి





పామూరు, మేజర్ న్యూస్ : ప్రజల సంక్షేమమే టిడిపి లక్ష్యం అని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాదిరెడ్డిపల్లి గ్రామ సచివాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి వృద్ధి, ప్రతి కుటుంబం సమస్యలకు పరిష్కారం చూపడం టిడిపి ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, తహసిల్దార్ ఆర్ వాసుదేవరావు, ఎంపీడీవో వి బ్రహ్మయ్య,టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్లూరి తిరుపతయ్య, టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్) చిలంకూరు, దాదిరెడ్డిపల్లి సర్పంచ్ లు మలినేని శ్రీనివాసులు,బద్దిపూడి శారమ్మ, బద్దిపూడి మార్కు, వింజం కొండయ్య, కుందూరు సుబ్బారావు, కుందూరు నాగార్జున, అబ్బూరి శేషయ్య,యరసింగు ముసలయ్య, కొప్పల్లి రాజేంద్ర, కొప్పల్లి సత్యనారాయణ, వింజం మధుబాబు, బద్దిపూడి యాకోబు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివి: ఎంఈవో రమాదేవి



దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను బోధించి వారి అభివృద్ధికి కృషి చేసిన పరకాల వెంకటేశ్వర్లు సేవలు మరువలేనివని మండల విద్యాశాఖ అధికారి రమాదేవి అన్నారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపంలో బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంపీపీఎస్ అన్నవరం నందు ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.యంగా పని చేస్తున్న వరకాల వెంకటేశ్వర్లు ఉద్యోగ విరమణ సభ గురుప్రసాద్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీఈఎఫ్ గౌరవ సలహాదారు ఖాదర్ మస్తాన్ రాజంపల్లి ప్రధానోపాధ్యాయులు వెన్నెల శ్రీనివాసరావు ఎ.పి.టి.ఎఫ్ 1938 జిల్లా అధ్యక్షులు బి.వెంకటరావు సన్మాన గ్రహీత వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించడానికి విచ్చేసిన స్నేహితులు, బంధు మిత్రులు, ఉపాధ్యాయ మిత్రులు, సంఘ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, సహాధ్యక్షులు పి.నజీర్, కోశాధికారి ప్రసాద్, గౌరవ అధ్యక్షులు గురుబ్రహ్మం, ఎన్‌వి బాలసుబ్రమణ్యం, జి.వేణు యు. టి. ఎఫ్ జిల్లా కార్యదర్శి మీనిగ శ్రీను, టి.రాజశేఖర్, కుటుంబ సంక్షేమ డైరెక్టర్, నారాయణ అధ్యక్షులు కె శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.ఖాసిం, ఏపీటిఎఫ్ అధ్యక్షులు ,టి శ్రీనివాసరావు, సీనియర్ ఉపాధ్యాయులు జి రాజశేఖర్, అన్నవరం పాఠశాల ఉపాధ్యాయులు పద్మావతి, సురేంద్ర, జీవీకృష్ణారెడ్డి, జి తిరుపతమ్మ ,బీసీఈ ఎఫ్ నాయకులు వివి రమణయ్య, ఎం సాంబయ్య ,మందపల్లి సుబ్బారావు, ఏడు కొండలు, కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, పి రంగా రావు, కాటిపల్లి వెంకటేశ్వర్లు, వెంకటరావు, బాజీవలి, రోశయ్య, సాధము ఏడుకొండలు, సుమన్ బద్రి, రామాంజనేయులు, అంజయ్య పాల్గొన్నారు. యు.టి.ఎఫ్ పక్షనా వి.రామిరెడ్డి, డి.వెంకటరెడ్డి, అనంతరం బీసీఎఫ్ పక్షాన వరకాల వెంకటేశ్వర్లు ఆయన సతీమణి సుశీలని పూలమాల దుశ్శాలువా,జ్ఞాపికతో సన్మానించారు.

# సామాన్యులకు జీఎస్టీ ద్వారా ఊరట: మంత్రి అనగాని





రేపల్లె మేజర్‌న్యూస్: సామాన్య ప్రజలకు ఎంతో ఊరట వ్యవసాయ రంగానికి ప్రోత్సాహంలో ఆంధ్రప్రదేశ్ లోని వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న పేద మధ్య తరగతి ప్రజల సంక్షేమం కోసం ఈ సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే ప్రోగ్రాం చేయడం జరిగిందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో దసరా నుంచి దీపావళి వరకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే ప్రోగ్రాంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం నెక్స్ట్ జెన్ జీఎస్టీ సంస్కరణలను ఆమోదించిందని ఈ సంస్కరణలు ముఖ్యంగా సాధారణ ప్రజల మరీ ముఖ్యంగా రైతుల జీవితాలను మెరుగుపరచడంపై దృష్టి సారించాయన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ దానికి సంబంధించిన యంత్రాలపై పన్ను రేటును తగ్గించారు. ఈ సవరించిన రేట్లు మినహాయింపులు 22సెప్టెంబర్ 2025 నుండి అమలులోకి వస్తాయని తెలిపారు. ఈ చర్యలు సామాన్య ప్రజలకు కుటుంబాలకు రైతులకు వ్యాపారులకు సకాలంలో ఉపశమనం కల్పిస్తాయని ఇది ఆత్మ నిర్బంధ లక్ష్యాలను సాధించడంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి అలాగే పేద మధ్య తరగతి రైతుల సంక్షేమానికి తోడ్పడుతుందని తెలిపారు. రైతులకు ఈ జీఎస్టీ తగ్గింపు వలన వచ్చే లాభాలను వివరంగా తెలిపారు.

అదేవిధంగా వ్యవసాయ ట్రాక్టర్లు గతంలో 12% జిఎస్టి ఉండగా ఇప్పుడు దానిని 7% తగ్గించి ఐదు శాతంగా నిర్ణయిం చారు. ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు గతంలో 18% జిఎస్టి ఉండగా ఇప్పుడు దానిని 5% తగ్గించారని అందువలన 13% పొదుపు జరుగుతుందని అలానే వ్యవసాయ యంత్ర పరికరాలపై గతంలో 12 శాతం జీఎస్టీ ఉండగా ఇప్పుడు దానిని ఐదు శాతం చేసినారు. అనగా ఏడు శాతం వరకు పొదుపు వస్తుంది. అలానే డ్రోన్లు గతంలో 18 శాతం ఉండగా ఇప్పుడు దానిని ఐదుశాతంగా తగ్గించారు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ యొక్క కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాంబశివ రావు, అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు (జి.ఎస్) జనసేన పార్టీ సమన్వయ కర్త మత్తి భాస్కరరావు, సంఘం డైరెక్టర్ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, కనకదుర్గమ్మ ఆలయ పాలక మండలి సభ్యులు జీవీ నాగేశ్వరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, చెరుకుపల్లి మండలం పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి, మండల, నిజాంపట్నం నగరం చెరుకుపల్లి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనే యులు, దండుప్రోలు వెంకటేశ్వర రావు, చింతల సుబ్బారావు, తాత ఏడుకొండలు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, గోగినేని పట్టాభి రామారావు తెలుగుదేశం, బీజేపీ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమం: సంతోషం

## పట్టణంలోని ఒకటో వార్డులో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతీ ఇంటికి సంక్షేమం - సంతోషం అందుతుందని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తు ముల అశోక్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, గణేష్ నగర్‌లో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణి చేశారు. 106 సంవత్సరాల వయస్సు కలిగిన అవ్వను కలిసి పెన్షన్ నగదును అంద చేశారు. అదే విధంగా వృద్ధులకు, దివ్యాంగులకు, పెన్షన్ నగదును అందచేసి కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "మన కూటమి ప్రభుత్వం ప్రతి నెలా 1వ తేదీన పింఛన్లను ఇంటింటికి అంద జేస్తోందని, నేడు మరో ప్రత్యేకమైన సుదినమని, జీఎస్టీ తగ్గడంతో కుటుంబ అవసర వస్తువుల ధరలు కూడా తగ్గాయని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళ లాగా ముందుకు తీసుకెళ్తున్నామని దేశ శ్రేయస్సుకు పాటు పడే ప్రధాని నరేంద్ర మోడీ, విజన్ ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, పట్టుదల కలిగిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కలయికతో రాష్ట్రంలో ప్రజా పాలన సూపర్ హిట్ అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, బీజేపీ నాయకులు జేవి నారాయణ, స్థానిక నాయకులు షేక్ జాఫర్, షేక్ అహ్మద్ బాష, తోట శేషగిరిరావు, కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర యాదవ్ మరియు మున్సిపల్ కమిషనర్ ఈవి రమణ బాబు, తహసీల్దార్ ఆంజనేయరెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన మారం వెంకారెడ్డి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును బుధవారం ఏఎంసీ మాజీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటిరెడ్డి, వల్లంరెడ్డి అంజిరెడ్డి తదితరులు ఉన్నారు.






దేవీ నవరాత్రుల సందర్భంగా విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వారిని దర్శించుకొని, అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'విజయవాడ ఉత్సవ్- 2025' కార్యక్రమంలో పాల్గొన్న ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి



# కూటమి పాలనలో ప్రజలంతా ఆనందం

## ఒకటో తేదీనే వంద శాతం పింఛన్లు పంపిణీ

## 37వ డివిజన్‌లో లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి పాలనలో అన్నీ వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. నగరంలోని 37వ డివిజన్ పరిధిలోని మంగమూరు రోడ్డు, గాంధీ నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గనుల శాఖ ద్వారా రావాల్సిన ఆదాయంపై నిరంతర పర్యవేక్షణ ఉండాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్: గనుల శాఖ ద్వారా ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంపై నిరంతర పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పి.రాజా బాబు చెప్పారు. బుధవారం ప్రకాశం భవనంలోని తన చాంబరులో గనులు, ఏపీ ఎండీసీ, పర్యావరణ కాలుష్యం నియంత్రణ మండలి, రవాణా, ఆర్టీసీ ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని గనుల విస్తీర్ణము, వాటి రకాలు, లభిస్తున్న ఉపాధి, రవాణా, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయము, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, తదితర వివరాలుపై కలెక్టర్ ఆరా తీశారు. ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. రాఘవరెడ్డి, డిటిసి సుశీల, ఆర్టీసీ ఆర్ఎం జి.సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ రాజాబాబును కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల, ఎరిక్షన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబును బుధవారం గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, యర్రగొండపాలెం టిడిపి ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబులు కలిశారు. ప్రకాశం భవనంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా పుష్ప గుచ్ఛం అందజేశారు. ఆయా నియోజకవర్గాలకు సంబంధించిన అంశాలపై కలెక్టర్‌తో వారు చర్చించారు.





# 3న రామచంద్రపురం, చినరావిపాడులలో రీసర్వే

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే కార్యక్రమములో భాగంగా 3వతేది నుండి చీమకుర్తి మండలంలోని రామచంద్రాపురం మరియు చినరావిపాడు గ్రామాలలో రీ సర్వే కార్యక్రమం ప్రారంబించడం జరుగుతుందని కావున సదరు గ్రామాల పరిధిలో గల రైతులు సర్వే చేయు సమయంలో హాజరు అయి సర్వే టీం వారికి సహకరించి సదరు భూములకు సంబంధించిన డాక్యుమెంట్స్, పట్టాదారు పాసు పుస్తకములు, ఆధార్ కార్డు జీరాక్స్, ఫోన్ నెంబరు, పాస్ ఫోటో లను అందజేయాలని చీమకుర్తి మండల తహసిల్దార్ ఆర్.బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు.


విజయదశమి
శుభాకాంక్షలు
వైకాపా నాయకులకు, కార్యకర్తలకు,
అభిమానులకు, బంధుమిత్రులకు,
శ్రేయోభిలాషులకు, ప్రజలకు
విజయదశమి
శుభాకాంక్షలు
తెలుగు అక్షరంతో అంతరిక్ష
ప్రయోగం చేసి పత్రికా రంగంలో
పెను సంచలనాలికి శ్రీకారం చుట్టిన
నేటిదినపత్రిక సూర్య
19వ వార్షికోత్సవం సందర్భంగా
యాజమాన్యానికి, సిబ్బందికి,
జర్నలిస్ట్ మిత్రులకు, పాఠకులకు, ప్రజలకు
శుభాకాంక్షలు
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్‌రెడ్డి గారు
మాజీ ముఖ్యమంత్రి వర్యులు
మీ...
కదిరి బాబూరావు
మాజీ శాసనసభ్యులు, కనిగిరి
విశాఖపట్నం పార్లమెంట్ వైసిపి పరిశీలకులు

# అర్హులందరికీ పింఛను అందిస్తాం: మంత్రి అనగాని





రేపల్లె, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం జిల్లాలో అర్హులైన లబ్దిదారులందరికి పంపిణీ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా రేపల్లెలోని 24వ వార్డు, నేతాజీ నగర్ లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్ళి వారు పెన్షన్ పంపిణీ చేసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని పెన్షన్ ప్రతినెల సరైన సమయానికి, ఇంటి వద్దకు వచ్చి అందిస్తున్నారా అని లబ్ధిదారు లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజల సేవలో అనే కార్యక్రమం ద్వారా ప్రతి నెల ఒకటో తారీఖున పింఛన్లను ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నారని వారు తెలిపారు. ఒక నెల పెన్షన్ తీసుకోకపోయినా అధైర్యపడవద్దని వారు లబ్ధిదారులకు తెలిపారు. ఒక నెల రెండు నెలలు పింఛన్ తీసుకోకపోయినా,మూడో నెల మూడు పింఛన్లు తీసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని వారు లబ్ధిదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేపల్లె రెవెన్యూ డివిజన్ అధికారులు రామలక్ష్మి, రేపల్లె మండల తహసిల్దార్ మోర్ల శ్రీని వాసరావు, మున్సిపల్ కమిషనర్ సాంబశివరావు, అనగాని శివప్రసాద్, కృష్ణా పశ్చిమ డెల్టా నీటి సంఘాల చైర్మన్ పంతాని మురళీధరరావు, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాస రావు (జి.ఎస్) జనసేన పార్టీ సమన్వయకర్త మత్తి భాస్కరరావు, సంఘం డైరెక్టర్ ప్రసాద్, తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు మేక రామకృష్ణ, కనకదుర్గమ్మ ఆలయ పాలక మండలి సభ్యులు జీవీ నాగేశ్వరావు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, చెరుకుపల్లి మండలం పొలిటికల్ మేనేజర్ కుమారస్వామి, మండల, నిజాంపట్నం నగరం చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, దండుప్రోలు వెంకటేశ్వరరావు, చింతల సుబ్బారావు, తాత ఏడుకొండలు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, పరిటాల యువసేన అధ్యక్షులు దండమూడి ధరణి కుమార్, గోగినేని పట్టాభి రామారావు తెలుగుదేశం, బీజేపీ,జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: ప్రజల జీవనానికి బలమైన ఆధారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని దాదిరెడ్డిపల్లి, చిలంకూరులో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, టిడిపి మండల నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), తహసిల్దార్ ఆర్. వాసుదేవరావు, ఎంపీడీవో వి. బ్రహ్మయ్య, సర్పంచ్లు మలినేని శ్రీనివాసులు, బద్దిపూడి శారమ్మ, యర సింగు మునలయ్య, కల్లూరి తిరుపతయ్య,వింజం కొండయ్య, కుందూరు సుబ్బారావు, కుందూరు నాగార్జున, బద్దిపూడి మార్కు, కొప్పల్లి సత్యనారాయణ, కొప్పల్లి రాజేంద్ర, బద్దిపూడి యాకోబు, అబ్బూరి శేషయ్య,యరసింగు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిధి అధ్యాపకుల పోస్టులకు ఇంటర్వ్యూలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడు జి.వి.ఎస్.ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు కళాశాల విద్యాశాఖ కమీషనర్ వారి ఉత్తర్వుల మేరకు ఫిజి కల్ డైరెక్టర్ శాంక్షన్ పోస్ట్,కంప్యూటర్ అప్లికేషన్స్ నాన్ శాంక్షన్ పోస్టులకు అతిధి అధ్యాపకుల ఎంపికకు ఇంట ర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సు ధారాణి బుధవారం తెలిపారు. ఈ నెల 7వ తేదీ ఉద యం10 గంటలకు అర్హత కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ఆమె తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ సబ్జెక్టుల్లో 55 శాతం మార్కులతో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం ఉత్తీర్ణులై ఉండాలి. ఎన్.ఈ.టి, ఎస్.ఈ.టి, పీహెచ్డీ అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడునని ఆమె తెలిపారు.

## వరద బాధితులకు తక్షణ చర్యలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు వరద ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక సమీక్షా సమావేశం ను కొల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది. సమావేశంలో మాజీ మంత్రి వర్యులు, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్‌లు సంబంధిత శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. సమీక్ష అనంతరం ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు కలిసి దోనేపూడి కరకట్ట వెంబడి వరద ముంపు గురైన పంట పొలాలను పరిశీలించారు. పరిస్థితులను ప్రత్యక్షంగా అవగాహన చేసుకుని, రైతులు మరియు బాధిత ప్రజల సమస్యలను విన్నారు. ఈ సందర్భంగా వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని, ప్రజల భద్రత కోసం రక్షణ చర్యలను బలోపేతం చేయాలని, బాధిత కుటుంబాలకు అవసరమైన సదుపాయాలు, ఆహారం, వైద్య సహాయం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అలాగే,బాధిత ప్రజలకు ధైర్యం చెబుతూ ప్రభుత్వం అన్ని విధాలుగా తమకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



## వాల్మీకి మహర్షి విగ్రహం భవితరాలకు మార్గదర్శకం

పామూరు, మేజర్ న్యూస్ : వాల్మీకి మహర్షి విగ్రహం భవితరాలకు మార్గదర్శకం అవుతుంది అని కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని డివి పార్కు ఆవరణలో బుధవారం శంకుస్థాపన చేశారు.ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసా దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లా డుతూ మహర్షి వాల్మీకి రామాయణ రూపశిల్పి మాత్రమే కాదు, సనాతన సంస్కృతికి వెలుగుదీపం అన్నారు. ఈ విగ్రహం కొత్త తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, పందిటి హరీష్, యిర్రి కోటిరెడ్డి, షేక్ గౌస్ బాషా, నొస్సం నాగేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన అన్నా

మార్కాపురం, మేజర్‌న్యూస్: ఒంగోలు టౌన్ స్థానిక ఎస్పీ కార్యాలయం నందు నూతనంగా నియమితులైన ప్రకాశం జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజుని గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన డాక్టర్ వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి సభ్యులుగా నియమించినందుకు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కలిసి కృతజ్ఞత అభినందనలు తెలిపారు. బుధవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు ఎమ్మెల్యేను వెంగయ్య మండలానికి చెందిన పలువురు నాయకులతో కలిసి శాలువాతో సన్మానించి చిన్న మొక్కను అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం అధిష్ఠానం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలుగుదేశం ఆవిర్భావం నుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా టిడిపి అభివృద్ధికి విశేషకృషి చేసిన తనను గుర్తించి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నియోజకవర్గ నాయకులు అభిమానుల సహకరంతో రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహామండలి సభ్యులుగా నియమించినందుకు ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర, డాక్టర్ వెంగయ్య, బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, యన్.సి.మాల కొండయ్య, తోడేటి గోపి, చెరుకుపల్లె వెంకటరెడ్డి, ఏ.రామకృష్ణంరాజు, పావలి తిరపతయ్య, సారె వెంకటసుబ్బయ్య, దొర తిరపతయ్య, పోకల మాల్యాద్రి, చంద్రశేఖర్, మహబూబ్ బాషా, భూషణం తదితరులు ఉన్నారు.



## చిలంకూరులో ఎల్లమ్మ అమ్మవారి విగ్రహప్రతిష్ట

పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని చిలంకూరు గ్రామంలో బుధవారం జరిగిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ అమ్మవారి ఆశీర్వాదంతో గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి మండల అధ్యక్షుడు బొల్లా నరసింహారావు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్),యర సింగు మునలయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి కూలీలకు ఈకెవైసి తప్పనిసరి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని ఉపాధి హామీ పథకం కింద ఉన్న కూలీలు ఈకెవైసి తప్పనిసరిగా చేయించుకునేలా ఉపాధి సిబ్బంది కృషిచేయాలని ఏపీఓ శ్రీనివాస నాయక్ అన్నారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయంలో సాంకేతిక, క్షేత్రసహాయకులు, సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం పనికివచ్చే ప్రతిఒక్కరికి ఈకెవైసి చేయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కూలీలను ముఖచిత్రం ద్వారా గుర్తించి బోగస్ మస్టర్లు లేకుండా చేయవచ్చని అన్నారు.

## మహ్మదాపురం ఉన్నత పాఠశాలలో వృత్తి విద్యాకోర్సులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం అందు 9, 10 తరగతులు చదువుతున్న ఒకేషనల్ విద్యార్థులు ఐటీ/ఐటీఇఎస్, బిఎఫ్ఎస్ఐ ట్రేడ్ల వృత్తి విద్యా కోర్సులలో భాగంగా పది రోజులపాటు ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇందులో ఆన్లైన్ సేవా సర్వీస్, బ్యాంకింగ్ సేవా సర్వీస్, వివిధ ఆన్లైన్ అప్లికేషన్స్‌ను అప్లై చేయడం, వాటిని డౌన్లోడ్ చేసుకోవడం, బంగారు బాల్యం తదితర విషయాలపైన ఒకేషనల్ ట్రైనర్స్ బొడ్డు వెంకట కృష్ణారెడ్డి, మూలే భారతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

## 3 నుంచి రీసర్వే ప్రారంభం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని మద్దులూరు గ్రామంలో ఈనెల మూడో తేదీన శుక్రవారం నుండి రీ సర్వే ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు సంతనూతలపాడు తహసిల్దార్ ఎస్.ఎల్. నారాయణ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా రైతులు తమ తమ భూములకు సంబంధించి హక్కు పుస్తకాలను సిద్ధం చేసుకోవాలని ఆయన కోరారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# చంద్రన్న కూటమి పాలనలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల లోని హసన్ బాద లోఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఒంగోలు పార్లమెంట్ టీఎన్‌టీయుసి ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య ఆయన మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు పాలనలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. ఆ గ్రామంలో బుధవారం ఉదయాన్నే ఇంటింటికి తిరుగుతూ ఆయన టిడిపి నాయకులు వీఆర్వో, సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని అన్నారు. అ రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.దాంతో కూటమి ప్రభుత్వాన్ని తామంతా ఆశీర్వదించాలని ఈదర మల్లయ్య కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు. నాగిరెడ్డి. వెంకటనారాయణ. ఎస్సీ సెల్ నాయకులు. ఎలకపాటి చెంచయ్య తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, వీఆర్వో రామ్మూర్తి, వెల్ఫేర్ అసిస్టెంట్ సక్కుబాయి, సర్వేయర్, పసుపులేటి రాంబాబు, అనుగోజు మురళి, తుర్రం సూర్యం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిషాసురమర్ధిని అలంకరణలో అమ్మ

దొనకొండ, మేజర్‌న్యూస్: దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా పదవ రోజు ఆనంద ఆశ్రమంలో వేంచేసియున్న జగన్మాత ఈశ్వరి దేవి మహిషాసురమర్ధిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు పూజారి మణి బాబు శర్మ గణపతి పూజ పంచామృతాభిషేకములు కాళికా అష్టోత్తర శతనామావళి చక్ర అర్చన సామూహిక కుంకుమ పూజ ఆయుధ పూజలు చేసి శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి మహా నైవేద్యాలు సమర్పించి మంగళ హారతులు ఇచ్చారు ఆలయ ధర్మకర్త భైరవానంద స్వామి మాట్లాడుతూ గురువారం శాంత స్వరూపిణి రాజరాజేశ్వరి సర్వ అలంకరణభూషినిగా భక్తులకు దర్శనమిస్తుందని భక్తులు దర్శించుకుని తరించాలన్నారుచుట్టూ ప్రక్కల గ్రామాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు పూజారి మనవశర్మ తీర్థప్రసాదాలు అందించగా వెంకటాపురం వాస్తవ్యులు యోధుమాటి కాశయ్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వెంగయ్యకు అభినందనలు తెలిపిన బడేనాయబ్ రసూల్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా నియమితులైన మండల టిడిపి మాజీఅధ్యక్షుడు, మండల పరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు(వెంగయ్య) కు అభినందన శుభాకాంక్షలు తెలువుతున్నట్లు మండలంలోని కోవిలంపాడు పంచాయతీ ప్రముఖులు, మండల టిడిపి నాయకులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్రాపూర్,మహారాష్ట్ర)అన్నారు. ఈ సందర్భంగా బడేనాయబ్ రసూల్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం నుండి మండలంలో పార్టీఅభివృద్ధికి విశేషకృషిచేసి మండల టీడీపీ అధ్యక్షుడుగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి విజయానికి మండలంలో మెజారిటీ తీసుకువచ్చి నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న వెంగయ్యను టిడిపి అధిష్ఠానం గుర్తించి ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులుగా నియమించడం అభినందనీయమని వెంగయ్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలువుతున్నట్లు బడేనాయబ్ రసూల్ అన్నారు.



## ఐనముక్కల గ్రామంలో పింఛన్లు పంపిణీ

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఐనముక్కల గ్రామంలోని బీసీ కాలనీ వీధిలో ఇవాళ ఉదయం టీడీపీ ఉపాధ్యక్షుడు షేక్ మాబ్, సొసైటీ చైర్మన్ టీడీపీ నేత బట్టు సుధాకర్ రెడ్డి,లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు ఇంటింటికి తిరిగి పెన్షన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలను అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం.నాసర్ రెడ్డి, మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వర రావు, స్థానిక టీడీపీ నేతలు మాజీ జెడ్పీటీసీ జంగిలి. పిచ్చయ్య, దర్శనం చంటి, బోళ్ల. బాలకృష్ణారెడ్డి. తంగిరాల.చెన్నా రెడ్డి, జడి లక్ష్మయ్య, తుమ్మల్, దర్గయ్య, షేక్. మంజూర్, కొప్పుల సుబ్బా రెడ్డి, మౌలలి, రఫీ , ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దని అలంకరణలో పోలేరమ్మ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కామేపల్లి గ్రామంలో వెలిసి ఉన్న పోలేరమ్మ దేవస్థానంలో దసరా నవరాత్రులు సందర్భంగా పదో రోజున మహిషాసుర మర్దిని దేవి రూపంలో పోలేరమ్మ తల్లిని అలంకరించినట్లు ఆలయ కార్యనిర్వణ అధికారి వై.బైరాగి చౌదరి తెలిపారు.

## మహిషాసురమర్దనిగా పార్వతమ్మ తల్లి, శ్రీబంగారమ్మ తల్లి





ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని చాకిచర్ల పెద్దపట్టపుపాలెంలో వేంచేసి యున్న శ్రీపెద్ద పార్వతమ్మ తల్లి, శ్రీబంగారమ్మ తల్లి అమ్మ వార్ల ఆలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘ నంగా జరుగుతున్నాయి. నవరాత్రుల సందర్భంగా శ్రీపెద్ద పార్వతమ్మ తల్లి,శ్రీబంగారమ్మ తల్లి బుధవారం శ్రీమహి షాసుర మర్దిని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టూ ప్రక్కల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.





## శైలజకు ఘన సన్మానం

టంగుటూరు, మేజర్‌న్యూస్: టంగుటూరు-1 గ్రామ సచివాలయం నందు మహిళా పోలీస్‌గా పనిచేస్తున్న ఆవుల శైలజ ఇటీవల వెలువడిన మెగా డీఎస్సీ నందు ఉపాధ్యాయురాలు ఎస్ఏ (సోషల్ )గా సెలెక్ట్ అయినందున బుధవారం టంగుటూరు పిఎస్ నుండి రిలీవ్ అయినారు. టంగుటూరు ఎస్సై వి.నాగమల్లేశ్వరరావు, సిబ్బంది సన్మానం చేసి అభినందించి తన సేవలను కొనియాడారు.

## రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు గాయాలు



కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి పట్టణంలోని పొగాకు బోర్డు వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ షేక్ ఖదీర్ తీవ్రంగా గాయపడ్డాడు. కొనకనమిట్ల మండలం పెదారికట్ల గ్రామానికి చెందిన ఖదీర్ బెంగళూరు నుంచి దసరా పండుగ సందర్భంగా తల్లిదండ్రులను కలుసుకోవడానికి వచ్చాడు. తండ్రి వలితో కలిసి కనిగిరికి ద్విచక్ర వాహనంపై వచ్చిన ఖదీర్ తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలో తండ్రి బ్యాగ్ మర్చిపోయిన విషయం తెలిసి, బ్యాగ్ తీసుకొచ్చేందుకు ఒంటరిగా కనిగిరికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. పట్టణంలోని పొగాకు బోర్డు వద్ద కారు ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ఖదీర్ రోడ్డుపై పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు కాగా, అధిక రక్తస్రావం జరిగింది. స్థానికులు వెంటనే కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం బంధువుల సహకారంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఒంగోలు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.



## మహిషాసురమర్దనిగా వల్లూరమ్మ

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామం నందు వెలసిన శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ వల్లూరమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు కుంకుమార్చనలు అమ్మవారికి పూలతో ప్రత్యేక అలంకరణలు చేయటం జరిగినది. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ వల్లూరమ్మ అమ్మవారు పదవ రోజు శ్రీ మహిషాసురమర్దని అలంకారంలో దర్శనం ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# పెన్షన్ల పంపిణీ పరిశీలించిన ఎంపిడివో సత్యం



కొమరోలు, మేజర్‌న్యూస్: మండలంలోని సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీని ఎంపీడీవో ఎస్.సత్యం, డిప్యూటీ ఎంపీడీవో జేసిహెచ్ చెన్నారావులు బుధవారం పరిశీలించడం జరిగింది. మండలంలో సామాజిక భద్రత పెన్షన్లు 13 సచివాలయాల పరిధిలో సుమారు 5500 పైగా ఉండగా వాటిలో దాదాపు 91% పంపిణీ చేయడం జరిగిందని వారు తెలియజేశారు. మిగిలిన వారందరూ కూడా ఆయా ప్రాంతాలకు వెళ్లి స్వగ్రామానికి చేరుకోకపోవడంతో వారు మిగిలిపోవడం జరిగిందని అలాగే వారందరికీ కూడా సచివాలయాల వద్ద సిబ్బంది అందుబాటులో ఉంటారని అక్కడే ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. అంతేకాకుండా సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్, అలాగే స్వచ్ఛత ఈ సేవ,స్వామిత్ర సర్వే వీటన్నిటిని కూడా సచివాలయాల పరిధిలో తిరిగి పరిశీలించి, సిబ్బందిని వేగవంతం చేసి, జిల్లా ప్రగతిలో మండలాన్ని ముందుంచేలా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది శ్రీనాథ్, పంచాయతీ కార్యదర్శులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టి 2.0 సంస్కరణపై అవగాహన ర్యాలీ



చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలో జీఎస్టి 2.0 సంస్కరణలపై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపారస్తుల వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రతి షాపు బయట జీఎస్టి తగ్గింపు బోర్డును అమర్చాలని ఎమ్మెల్యే తెలియజేశారు. జీఎస్టీ నూతన సంస్కరణలతో పేద మధ్యతరగతి కుటుంబాలకు అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రషీద్, మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్, మున్సిపల్ కౌన్సిలర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## 'పొలం పిలుస్తుంది'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని అయిన ముక్కల గ్రామంలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్ పాల్గొని రైతులు సాగు చేసిన మిరప పంటను సందర్శించి మిరప పంటలో రసం పీల్చే పురుగు నివారణకు వేప గింజల కాషాయం పిచికారీ చేయాలని తెలిపారుఅలాగే యూరియా అవుట్ రీచ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఏ శివ శైలజ, రైతులు పాల్గొన్నారు.

# అవకాశాలు అందిపుచ్చుకొని వ్యాపారావేత్తలుగా ఎదగాలి

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల బాపనమ్మ కళ్యాణమండపంలో చీరాల మెప్మా ఆధ్వర్యంలో పియం స్వానిధి 2.0లో భాగంగా వీధి విక్రయ దారుల లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమంలో పాల్గొని స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ నుండి రూ. 10 కోట్ల 2 లక్షల రూపాయలు రుణాల చెక్కులను శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పంపిణీ చేశారు.



ఈ సందర్బంగా చిరు వ్యాపారులు, వీధి విక్రయ దారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఎమ్మెల్యే సమీక్షించాను. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధానమంత్రి స్వనిధి పథకం ద్వారా లభించే రుణాలను సకాలంలో చెల్లించుకుంటూ, మరిన్ని అవకాశాలను పొందాలన్నారు. వ్యాపారాల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రతి చిన్న వ్యాపారి పెద్ద వ్యాపారవేత్తగా ఎదగగలరని కోరుకుంటున్నాను. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న లోక్ కళ్యాణ్ మేళా కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని, లభించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, బాపట్ల జిల్లా మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆనంద్ సత్య పాల్ మున్సిపల్ కమిషనర్ రషీద్, మెప్మా సిటీ మేనేజర్ డొక్కా చిన కొండయ్య, కూటమి నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్యాంకుల మేనేజర్లు, మెప్మా ఆర్పీలు, డ్వాక్రా సంఘం మహిళలు,వీధి విక్రయ దారులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అనగాని సత్య ప్రసాద్‌ను కలిసిన బాపట్ల జిల్లా ఎస్పీ



సూర్య ప్రతినిధి బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బుధవారం బాపట్ల జిల్లా కొల్లూరు ఎంపీడీఓ కార్యాలయంలో కృష్ణా నది వరదలపై బుధవారం సమీక్షా సమావేశంకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని కలసి జిల్లాలో శాంతి భద్రతలు గురించి మంత్రితో చర్చించారు.



## ఈపూరుపాలెంలో పెన్షన్‌లు పంపిణీ

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు చీరాల నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం ఈపూరుపాలెం గ్రామపంచాయతీ నిర్వహించారు. ఈ సందర్బంగా బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి గుద్దంటి చంద్రమౌళి చేతుల మీదగా పెన్షన్ లు అందజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బండారు బాబుజి, విన్నకోట జగదీష్, తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాలకు చెందిన 1995 సంవత్సర 10 వ తరగతి చిన్న నాటి మిత్రులు విజయదశమి పండగ సందర్భంగా కటారి వారి పాలెంలో సముద్ర తీరము మందు ఆత్మీయ సమ్మేళనము బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిత్రులందరికీ మాట్లాడుతూ 30 సంవత్సరాల కలయికలో తమ జీవితంలో అనేక అనుబంధాలు, మమతలు,అనుబంధాలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తరగతి విద్యార్థులు సజ్జా శ్రీపతి, బట్ట కోటి నాగేశ్వరావు, ఐలా రామ కృష్ణ, నాసిక శివాజీ, సజ్జా బాల సుబ్రహ్మణ్యం, లేళ్ళ శివా, జాగబత్తిని నాగేశ్వరావు తదితర కుటుంబ సభ్యులు, వారి పిల్లలు ఉన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎస్‌టిఆర్



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో ఒకటో తారీకు వచ్చిందంటే గ్రామాల్లో పండగ వాతావరణంలా ఉంటుందని హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సాని కొమ్ము తిరపతి రెడ్డి అన్నారు మండలంలోని పలు గ్రామాల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా మన కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని జరిగిన సంవత్సరం రోజుల పాలనలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం రెండు కల్లగా భావించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలన సాగిస్తుంటే కనిగిరిలో అభివృద్ధి దేయంగా అహర్నిశలు పనిచేస్తూ నియోజకవర్గానికి కావలసిన నిధులను సమకూర్చి నియోజ కవర్గంగంలో ప్రజలందరికీ అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించడంలో మన ఎమ్మెల్యే సరైనోడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పనిచేస్తున్నారని మండలంలో నూతనంగా మంజూరైన పెన్షన్లను పంపిణీ చేయడం జరిగింది. గ్రామాల్లో ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్ధనిగా కామాక్షిదేవికి పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సిఎస్ పురం పట్టణంలోని అతిపురాతన మహిమాన్విత శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానం నందు విజయదశమి పండుగ సందర్భంగా జరుగుతున్న దసరా ఉత్సవాలలో పదవరోజు బుధవారం శ్రీకామాక్షి అమ్మవారిని మహిషాసురమర్ధనిగా అలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు కొల్లిపరశ్రీ కృష్ణశర్మ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బుధవారం ఉదయం శ్రీకామాక్షి అమ్మవారికి చంద్రమౌళీశ్వరస్వామికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఉభయదాతలచే దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేశారు. సాయంత్రం మహిషాసురమర్ధని అలంకరణలో ఉన్న కామాక్షి అమ్మవారికి



పూజలుచేసి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగాభక్తులు అధికసంఖ్యలో పాల్గొని భజనలు భక్తిపాటలతో పూజలుచేసి తీర్ధప్రసాదాలు స్వీకరించారు. అదేవిధంగా విజయదశమి సందర్భంగా గురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి తీర్ధప్రసాదాలు అందజేయనున్నట్లు దేవస్థానం నిర్వాహకులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు పరామర్శించిన ఎమ్మెల్యే



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు మండలం చాకిచర్ల గ్రామ తెలుగు దేశం పా ర్టీ అధ్యక్షుడు మిరియం మల్లికార్జున బైక్ పై ప్రయాణి స్తూ గాయపడి ఉలవపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న విషయం తెలుసుకున్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆసుపత్రికి వెళ్లి మల్లికార్జున పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆస్పత్రికి వెళ్లిన ఎమ్మెల్యే ఆసుపత్రిలోని సిబ్బంది హాజరు పట్టికను,రికార్డులను పరిశీలించారు. ఆసు పత్రిలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హాస్పిటల్లో మందులు కొరత లేకుండా చూసుకోవాలని డాక్టర్లకు సూచించారు. సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలని,లేనిచో చర్యలు తప్పవని సిబ్బందిని ఎమ్మెల్యే హెచ్చరించారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు విన్నకోట



బాపట్ల, మేజర్‌న్యూస్: అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, బాపట్ల జనసేన నాయకులు విన్నకోట సురేష్ బాపట్ల జిల్లా ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఓర్పు, సహనం, నిజాయితీతో జీవిస్తే ఎప్పటికైనా విజయం వరిస్తుందని విజయదశమి పండుగ అంతరార్ధమని, ప్రజలందరూ విజయదశమి స్ఫూర్తితో తమ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు.. అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఆ దుర్గామాత కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండగ జరుపుకోవాలని విన్నకోట సురేష్ ఆకాంక్షించారు.



## టిడిపి కూటమి ప్రభుత్వంలో ప్రజాసంక్షేమం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మండల పిఎసియస్ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఉప్పలపాడు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్నట్లు అదేవిధంగా ప్రతినెలా ఒకటవతేదీన ఇంటివద్దకు వచ్చి దాదాపు తొంభైశాతం పింఛన్లు పంపిణీచేసి సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు అన్నారు. ఈకార్యక్రమంలో చెరుకుపల్లె వెంకటరెడ్డి,సచివాలయ సిబ్బంది,పలువురు నాయకులు,పించన్ లబ్ధిదారులు ఉన్నారు.



## రక్తదానం ప్రాణదానంతో సమానం

పర్చూరు, మేజర్‌న్యూస్: ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా బుధవారం బి.వి.ఆర్ రోటరీ భవనంలో రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో 3150 గవర్నర్ డాక్టర్ ఎస్. వి. రాంప్రసాద్, అమరావతి రీజియన్ బ్లడ్ డొనేషన్ చైర్మన్ వేణు గోపాల్, అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్, కార్యదర్శి కోమటి ఆంజనేయులు, రత్న ప్రభాకర్, నాగబైరు శ్రీనివాసరావు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి, సభ్యులు కోటా శ్రీనివాసరావు, పాబోలు ఉదయభాస్కర్, రావి సత్యనారాయణ, కొల్లా నరేంద్ర కుమార్, కె. ఎస్. ఆర్. కే. ప్రసాద్, నాగుబడి సుబ్బారావు, దండా శ్రీనివాసరావు, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర రావు, కాలువ సత్యనారాయణ, మున్నంగి వెంకటసుబ్బయ్య, లక్కింశెట్టి లక్ష్మణరావు రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్ జి.లక్ష్మీ సుశీరాణి, తమ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా 51 మంది రక్తదానం చేశారు. గవర్నర్ రాంప్రసాద్ వారిని అభినందించారు.

## వేగేసిన ఫౌండేషన్ ట్రై సైకిల్ పంపిణీ



బాపట్ల, మేజర్ న్యూస్: బాపట్ల టిడిపి కార్యాలయంలో బుధవారం వేగేశన ఫౌండేషన్ తరపున బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ట్రై సైకిళ్ళు, హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవారు అందులోను అంగవైకల్యం కలిగిన వారు ఈ సైకిల్ ఎంతగానో ఉపయోగపడతాయని, వారి చిరునవ్వే తన ఆనందం అని తెలిపారు. నియోజకవర్గంలో ఆరుగురికి ఈ ట్రై సైకిల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. భవిష్యత్ లో కూడా పౌండేషన్ తరుపున సేవా కార్యక్రమాలు నిర్వహిస్థానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ సేవ ట్రస్టు ద్వారా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం



పంగులూరు, మేజర్‌న్యూస్: పేద విద్యార్థుల చదువుల కోసం తమ ట్రస్టు ద్వారా ఆర్థిక సహాయం అందజేసినట్లు విశ్వకర్మ సేవా ట్రస్ట్ అధ్యక్షులు తక్కెల్లపాటి రామకృష్ణ బుధవారం తెలిపారు. అద్దంకి కి చెందిన మన్నం జ్యోతి దంపతులు వారి పిల్లల చదువుల నిమిత్తం ఆర్థిక సహాయం కోరుతూ విశ్వకర్మ సేవా ట్రస్టును సంప్రదించారని, వారి ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని వారికి ఆర్థిక సహాయం చేయడానికి ట్రస్ట్ నిర్ణయించిందని చెప్పారు. ట్రస్టు సభ్యులతో పాటు దయామూర్తులైన దాతలు నుండి విరాళాలు సేకరించి ట్రస్ట్ సభ్యులు ,దాతలు చేతుల మీదుగా బుధవారం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించామన్నారు. పిల్లలు కష్టపడి చదివి ప్రయోజకులు కావాలని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గమనించి చదువుపై శ్రద్ధ పెట్టి ఉన్నత స్థానానికి ఎదిగి తల్లిదండ్రులకు ఆసరాగా ఉండాలని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో పంగులూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు, ట్రస్టు ఉపాధ్యక్షులు కొండముది ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి టి.నాగేంద్రప్రసాద్, కోశాధికారి రావినూతల శ్రీనివాసులు, చెన్నుపల్లి మధుబాబు పాల్గొన్నారు.

## ఆహ్లాద, ఆధ్యాత్మిక వాతావరణంలో పండుగ నిర్వహించుకోవాలి

### పట్టణ ప్రజలకు దశరా శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై వేమన



పొదిలి,మేజర్‌న్యూస్: దసరా పండుగను ఆద్యాత్మిక వాతవరణంలో ఆనందంగా జరుపు కొవాలని ఎస్ ఐ వి వేమన పట్టణ ప్రజలను కోరారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, పేకాట వంటి చట్టవ్యతిరేక కార్యాకలపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. బైక్ ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి వాహనాలు నడపటం, మైనర్లు వాహనాలు నడపటం, గంజాయి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. అసాంఘిక కార్యాకలపాలకు పాల్పడితే ఎంతటి వారైనా వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు.పండుగను ఆనందంగా జరుపుకొని, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండే విధంగా ఉండాలని ఆయన సూచించారు. గంజాయి అమ్మకాలపై ఎటువంటి సమాచారం ఉన్న తెలియజేయాలని కొరారు.దశరా పండుగ సందర్బంగా గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించ నున్నట్లు ఆయన తెలిపారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

మేజర్‌న్యూస్: మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ పంచాయతీ అధికారులు మరియు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. కొర్రపాటి వారి పాలెం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ. కార్యక్రమం. సందర్భంగా తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు మాట్లాడుతూ పెన్షన్ దారులకు ఒకరోజు ముందే దసరా పండగ వచ్చింది అలాగే కూటమి ప్రభుత్వంలో ప్రతి నెల ఒకటో తారీకు పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుంది కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు పండగ సమయంలో ఈ పథకాన్ని ఉపయోగిస్తూ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎంపీడీవో పి అజిత పంచాయతీ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## మండలంలో తొలిరోజే 93.13 శాతం పెన్షన్లు పంపిణీ

### -ఎంపిడివో రాఘవేంద్ర -

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండలం లోని 17 సచివాలయ పరిధిలో 6038 మంది పెన్షన్ దారులకు పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉండగా తొలిరోజే 5623 మందికి పెన్షన్లు పంపిణీ చేసి 93.13 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో రాఘవేంద్ర తెలిపారు.. 17 సచివాలయాల పరిధిలో 415 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. బండ్లమూడి సచివాలయ పరిధిలో 12 మందికి, బూదవాడలో 16 మందికి, చంద్రపాడు లో 39 మందికి, చినరావిపాడు లో 17 మందికి, దేవరపాలెం లో 29 మందికి, గాడిపర్తివారి పాలెం లో 126మందికి, గోనుగుంటలో 45 మందికి, ఇలపావులూరులో 20 మందికి, కె.వి పాలెం లో 34 మందికి, మంచికలపాడులో 16 మందికి, నిప్పట్లపాడులో 14 మందికి, పి నాయుడుపాలెంలో 20 మందికి, పల్లామల్లిలో 41 మందికి, పులికొండలో 13 మందికి, ఆర్ ఎల్ పురం లో 36 మందికి, రామచంద్రాపురంలో 27 మందికి, తొర్రగుడిపాడు సచివాలయ పరిధిలో 14 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి ఉందని ఎంపీడీవో రాఘవేంద్ర తెలియజేశారు.

## క్రీడల ద్వారా ఉజ్వల భవిష్యత్తు

- రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య
- ఖోఖో సూపర్ లీగ్ విజేత రైసింగ్ ఈగల్
- ఖోఖో ద్వారా పంగులూరుకు ప్రత్యేక గుర్తింపు






పంగులూరు, మేజర్‌న్యూస్: క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు, మానసిక ప్రశాంతత కూడా పెంపొందుతుందని ఆంధ్రప్రదేశ్ ఖో ఖో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య అన్నారు. పంగులూరులోని మాగుంట సుబ్బ రామిరెడ్డి, బాచిన నారాయణమ్మ జూనియర్ కళాశాలలో గల ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీలో సోమవారం నుండి జరుగుతున్న సూపర్ లీగ్ ఖో ఖో పోటీలు బుధవారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీల్లో మొదటి స్థానాన్ని రైసింగ్ ఈగల్, ద్వితీయ స్థానాన్ని ఐరన్ బుల్స్, మూడవ స్థానాన్ని ఫైర్ కింగ్స్ సాధించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గరటయ్య మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా పంగులూరులో ఖోఖో క్రీడకు ప్రాధాన్యతనిచ్చి, ప్రోత్సహిస్తున్నామన్నారు. చిన్న గ్రామమైన పంగులూరు నుండి రాష్ట్ర ,జాతీయ, అంతర్జాతీయ స్థాయిల వరకు ఖోఖోను తీసుకెళ్లామన్నారు. పిడి సీతారామిరెడ్డి సారధ్యంలో

భారతదేశ చరిత్రలోనే ఎక్కడ ఏ గ్రామంలో జరగనంతగా పంగులూరులో ఖోఖోను నిర్వహిం చామని, ఖో ఖో అంటే పంగులూరు, పంగులూరు అంటే ఖో ఖో అనే విధంగా చేశామని చెప్పారు. వందలాదిమంది విద్యార్థులు ఖో ఖో క్రీడాకా రులుగా తయారయ్యి ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారని, అనేకమందికి ఉద్యోగాలకు కూడా ఈఆట ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఎస్ ఆర్ ఆర్ ఖో ఖో అకాడమీ డైరెక్టర్, రాష్ట్ర ఖో ఖో అసోసియేషన్ కార్యదర్శి మేకల సీతారామిరెడ్డి మాట్లాడుతూ, పంగులూరు గ్రామ ప్రజల సహకారంతో ఖో ఖో క్రీడను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లామని, అనేక మందికి ఉపాధి కల్పించా మని చెప్పారు. రాష్ట్ర కోకో అసోసియేషన్ చైర్మన్ బాచిన చెంచు గరటయ్య సహకారంతో, ఈ ప్రాంగణంలో ఎన్నో క్రీడా పోటీలు నిర్వహించా మని, ఈ ప్రాంత ప్రజలందరికీ ఖో ఖో పట్ల ప్రత్యేకమైన అభిమానాన్ని చేకూర్చమని అన్నారు. పంగులూరు,ఈ ప్రాంత పరిసర గ్రామాల ప్రజలందరూ సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షులు డాక్టర్ బత్తుల వీరనారాయణ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతంలో ఖోఖో వంటి క్రీడను ప్రభావితం చేసిన సీతారామిరెడ్డి, గరటయ్య లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విజేతలైన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ట్రెజరర్ షేక్ కాలేషా వలి, గ్రామ పెద్దలు కరణం హనుమంతరావు, రాయిని వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## విజయశ్రీలో రాయితీపై వైద్యసేవలు

### ప్రతి నెల ఒకటో తేదీన రాయితీ వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలి: డాక్టర్ వెంకటేశ్వరరావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రతీ నెల ఒకటో తేదీన రాయితీపై అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజయ శ్రీ హాస్పటిల్ అధినేత డా. వెంకటేశ్వర్లు సూచించారు. విజయశ్రీలో జీర్ణకోశ వ్యాధులపై అవగాహన సదస్సు, పేదలకు దేవరకొండ సుబ్బయ్య మెమోరియల్ ఎడ్యుకేషనల్ సోసైటి, విజయశ్రీ హస్పిటల నిర్వాహకులు డా డి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నగరంలోని 60అడుగుల రోడ్డులోని విజయశ్రీ హస్పిటల్‌లో జీర్ణ కోశవ్యాధులపై ఆహార నియమాలు గురించి అవగాహన కల్పించారు. ప్రతినెల 1వ తారీఖున తెల్లరేషన్ కార్డు దారులకు 50 శాతం రాయితీతో అందించే వైద్య పరీక్షలు 42 మంది ఉపాయోగించుకున్నారు. వీరిలో 29 మంది ఒ.పి విభాగంలో రాయితీ పొం దారు. దీర్ఘ కాలిక అన్న వాహిక, జీర్ణా శయం సమస్యలు ముఖ్యంగా అల్సర్ (పుండు) క్యాన్సరు వ్యాధి నిర్ధారణ పరీక్ష (గ్యాస్ట్రోస్కోపి)ను 22మంది వినియోగిం చుకున్నారు. వీరిలో ఒకరికి అల్సర్ జబ్బు (జీర్ణాశయం, చిన్నప్రేగు)గా నిర్ధారిం చారు. పెద్ద ప్రేగు దీర్ఘకాలిక వ్యాధులు, క్యాన్సర్‌కు చేసే కొలనోస్కోపి ఒకరికి చేశారు. బ్లెడ్ టెస్టు (ల్యాబ్) కొరకు 32మంది వినియోగించుకొన్నారు. ప్రతి నెల 2వ శనివారం హెపటైటిస్ బి.సి వ్యాధులకు ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు చేయ బడతామని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ వెంకటేశ్వర్లు కోరారు.

## అనుమతి లేకుండా బాణాసంచా నిల్వ, తయారీపై చర్యలు

**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**

**జిల్లావ్యాప్తంగా బాణా సంచా తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్లపై ఆకస్మిక తనిఖీలు**





ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా రానున్న దీపావళి సందర్భంగా బాణసంచా తయారీ, నిల్వకేంద్రాలు, దుకాణాలలో తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు బుధవారం పత్రికా ప్రకటన ద్వారా హెచ్చరించారు. దీపావళి పండుగ నేపథ్యంలో ఎస్పీ ఆదేశాలతో ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఎక్కువగా క్రాకర్స్ నిల్వలు ఉంచిన వాటిపై ఫైర్ సేఫ్టీ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తున్నారా...? లేదా...? అనేదానిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఎస్పీ ఆదేశాలతో బాణసంచా తయారీ కేంద్రాల్లో, విక్రయ కేంద్రాల్లో పోలీస్ సిబ్బంది ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఫైర్ క్రాకర్స్ షాపు నిర్వహకులు ఫైర్ అధికారులు ఇచ్చిన నిబం ధనలకు అనుగుణంగా షాపు నిర్వహిస్తున్నారా..? లేదా అనేది పూర్తి స్థాయి లో పరిశీలించారు. ఎద్దైన జరగరాని ఘటన జరినప్పుడు షాపులో అమర్చిన ఫైర్ పరికరాలు పని చేస్తున్నాయా లేదా అని చెక్ చేయటం జరిగింది. బాణసంచా తయారీ కేంద్రాల్లో గాని లేదా విక్రయ కేంద్రాల్లో గాని 18 సంవత్సరాలు లోపు పిల్లలను ఉంచరాదని, ఏమైనా అనుకోని సంఘటనలు సంభవించిన ఎడల నివారణ కొరకు నీరు, ఇసుక, తదితర అగ్నిమాపక సామాగ్రిని తప్పనిసరిగా సిద్ధంగా ఉంచుకోవాలని యజమానులకు తెలియ చేసినారు. అంతేకాకుండా తయారీ కేంద్రాలకు ఫైర్ ఇంజన్ సులభంగా చేరుకునేలా మార్గం ఉందా లేదా అనే అంశాన్ని కూడా పోలీసులు పరిశీలించారు. పోలీసు నిబంధ నలు ఎవరు ఉల్లంఘించిన అలాంటి వారిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకుంటామవి హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఎవరైనా ఉల్లంఘించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామవి హెచ్చరించారు.

## బీసీ బ్యాంకు కాలనీలో చిల్లచెట్లు తొలగింపు

పొదిలి, మేజర్‌న్యూస్: పొదిలి పట్టణంలోని బీసీ, బ్యాంక్ కాలనీల వెనక వైపు ఖాళీ స్థలంలో పెరిగిన చిల్ల చెట్లను ఎస్సై వేమన దగ్గరుండి బుధవారం జె సి బి ద్వారా తొలగించే పనులు చేపట్టారు. బి సి కాలనీ మరియు బ్యాంకు కాలనీ వెనుక నిర్మానుష్యంగా ఉన్న ప్రదేశంలో బహిరంగ మద్యపానం మరియు అసాంఘిక చర్యలు తరచుగా జరుగుతున్నాయి అనే సమాచారం మేరకు స్థానికులు సహకారంతో చిల్ల చెట్లు మరియు పొదలును తొలగించటం జరిగినది. దగ్గరుండి పనులు చేయించిన ఎస్ ఐ వేమనకు స్థానికులు అభినందనలు తెలిపారు.

# సీమౌత్ సమస్యపై రోడ్డెక్కిన మత్స్యకారులు

- ఎల్ షేప్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్
- ఈపురుపాలెం స్ట్రెట్ కట్ సీమౌత్ పునరుద్ధరణపై మత్స్యకారుల ఆందోళన
- బాపట్లలో రోడ్డుపైనే వంటావార్పుతో నిరసన
- జీవనాధారాన్ని కాపాడండి మత్స్యకార గ్రామాలు డిమాండ్
- మత్స్యకారుల ఆందోళనతో స్పందించిన కలెక్టర్
- కలెక్టర్ హామీతో తాత్కాలిక విరమణ చేసిన మత్స్యకారులు








సూర్య ప్రతినిధి బాపట్ల

ఈపురుపాలెం స్ట్రెట్ కట్ సీమౌత్ పునరుద్ధరణపై మత్స్యకారుల ఆందోళన ఉద్ధృతమైంది. వాడరేవు, పాకలు, చిన్నబర్సా, పెద్దబర్సా, దానవాయిపేట, అడవిపల్లిపాలెం, కృపానగరం, సునామి కాలనీ, గాది వెంకట్‌రెడ్డి కాలనీ, రామపురం, విజయలక్ష్మీపురం గ్రామాలకు చెందిన మత్స్యకారులు సహజసిద్ధమైన ఎల్-ఆకార సముద్ర మొఘ పూర్వస్థితికి రావాలి, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. దశాబ్దాలుగా మత్స్యకారుల బోట్ల రాకపోకలకు జీవనాధారంగా ఉన్న ఈపురుపాలెం సీమౌత్‌ను కొందరు ప్రైవేట్ వ్యక్తులు రాజకీయ, అధికార అండదండలతో ఆక్రమించుకున్నారని మత్స్యకారులు ఆరోపిస్తున్నారు.రిసార్ట్స్, రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం అనుమతులు తీసుకుని రాళ్లకట్టలు వేసి సముద్ర ద్వారాన్ని మూసివేయడం వల్ల మత్స్యకారుల వృత్తి ప్రమాదంలో పడింది. వందల కుటుంబాల జీవనాధారం కూలిపోతోందని వారు చెబుతున్నారు. సీమౌత్ ధ్వంసానికి వ్యతిరేకంగా స్థానిక మత్స్యకారులు గత మూడు నెలలుగా నిరంతర పోరాటం చేస్తున్నారు. పలు సార్లు స్థానిక అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ, సమస్య పరిష్కారమవకపోవడంతో వారు తీవ్ర నిరసనలకు దిగుతున్నారు.

**విచారణ కమిటీ పనితీరుపై అనుమానాలు**

గతంలో కలెక్టర్ ఏర్పాటు చేసిన విచారణ కమిటీ ఇప్పటివరకు ఎలాంటి ఫలితాలను ఇవ్వలేదని మత్స్యకారులు అంటున్నారు.కబ్జాదారులను విచారించిన అధికారులతోనే విచారణ జరపడం వల్ల ఎలాంటి న్యాయం జరగదని అని వారు మండిపడ్డారు. విచారణ జరుగుతూనే సీమౌత్ పూడ్చివేత, రోడ్లు వేసి తీరం లోపలికి వెళ్ళటం, మొక్కలు నాటడం వంటి చర్యలు కొనసాగుతున్నాయని మత్స్యకారులు ఆరోపించారు.

**బాపట్లలో రోడ్డుపై నే వంటా వార్పు నిరసన**

బుధవారం ఉదయం బాపట్ల కలెక్టరేట్ వద్ద భారీగా మత్స్యకారులు బైటయించారు. రోడ్డు వద్ద ధర్నా, వంటావార్పు నిర్వహించి నిరసన తెలియజేశారు.మా జీవనాధారాన్ని కాపాడకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం అని వారు హెచ్చరించారు.

**మత్స్యకారుల జీవనానికి ఇబ్బంది రానివ్వం**
**-కలెక్టర్ వినోద్ కుమార్**

నిరసనలో పాల్గొన్న మత్స్యకారులను కలెక్టర్ వి. వినోద్‌కుమార్ ఆహ్వానించి సమస్యలపై చర్చించారు. సీమౌత్ సమస్యపై సర్వే చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. మత్స్యకారుల జీవనాధారానికి ఎలాంటి ఇబ్బంది రానివ్వం. లేనిపోని అపోహలు నమ్మొద్దు అని ఆయన హామీ ఇచ్చారు.మత్స్యకారులుకు కలెక్టర్ ఇచ్చిన హామీల పట్ల సానుకూలంగా స్పందించినప్పటికీ వాటి అమలు కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని పట్టుబట్టారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఉమా మహేశ్వర్, ఇన్‌చార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్‌డీవో పి. క్లోరియా, చీరాల ఆర్‌డీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**మత్స్యకారుల తీర్మానం**

కలెక్టర్ ఇచ్చిన మాటలు మరోసారి అమలు కాకపోతే తమ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మత్స్యకారులు స్పష్టం చేశారు. అవసరమైతే జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్రస్థాయిలో కూడా ఉద్యమాన్ని విస్తరిస్తాం అని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భక్కా పరంజ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, హైకోర్ట్ అడ్వొకేట్ సైకం రాజశేఖర్,మాజీ సర్పంచ్ ఎరుపల్లి రమణ, పిక్కి నారాయణరావు డాక్టర్ వాసుపల్లి సూరిబాబు శీలం రవి,జాతీయ మత్స్యకార సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పీక్కి సంతోష్ కుమార్,నాగాంజనేయులు కొండయ్య, బాబురావు, సిరిపిల్లి యేసు, చొక్కా రాంబాబు, పిక్కి సామ్యూల్, పీక్కిసత్తిబాబు ధోనే రాజు, మేరుగ శ్రీను, పీక్కి రాంబాబు, పిక్కి దేవుడు యజ్జలబాబ్జి, కోరాడా రవి,పిక్కి శ్రీను, ధోనే కనకరావు, ఎరుపల్లి కోదండ రావు,?సూరడ బంగారయ్య పలువురు పాల్గొన్నారు.

## కౌలు రైతులు పంటను ఈ-క్రాప్‌లో నమోదు చేయాలి: జమలయ్య



త్రిపురాంతకం, మేజర్ న్యూస్: కౌలు రైతుల పండిస్తున్న పంటలను ఈ-క్రాప్ నమోదులో చేయడం లేదని కౌలుగుర్తింపు కార్డులు లేవని చెప్పి కౌలురైతులు పట్ల నిర్లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వ వ్యవహరించడం సరైంది కాదని, కౌలురైతుల పండిస్తున్న అన్ని పంటలను ఈ- క్రాప్ లో నమోదు చేసి ఉచిత పంటల బీమా పథకం అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సీనియర్ నాయకులు దేవాండ్ల శ్రీనివాస్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతు సంఘం కార్యదర్శి బాణాల రామయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం బృందం త్రిపురాంతకం మండలంలోని గణపవరం,మేడిపి, ఎండూరువారి పాలెం,రాజుపాలెం తదితర గ్రామాల్లో కౌలురైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించారు. కౌలు సేద్యంలో ఎదుర్కొంటున్న సమస్యలను కౌలు రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామాల్లో ఒక కౌలురైతుకు కూడా గుర్తింపు కార్డు జారీ చేయకపోవడం బాధాకరమని, గుర్తింపు కార్డులు లేకపోవటం వలన అన్నదాత సుఖీభవ పథకం భూమిలేని పేద కౌలురైతులు పొందలేరని రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదిక మీద భూమి లేని పేదకౌలు రైతులను గుర్తించి కౌలు గుర్తింపు కార్డులు జారీ చేసి అన్నదాత సుఖీభవ పథకాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. గుర్తింపు కార్డు లేకపోవడం వల్ల ఈ పంట నమోదులో కూడా కౌలరైతుల పండించిన పంటను నమోదు చేయకపోవడం బాధాకరమన్నారు. వ్యవసాయశాఖ రూపొందించిన నిబంధనల్లో కౌలుగుర్తింపు కార్డు లేకపోయినా విచారించి కౌలురైతుల పండించిన పంటలు నమోదు చేయాలని పేర్కొన్నప్పటికీ వ్యవసాయ అధికారులు నిబంధనను ఉల్లంఘిస్తున్నారని కౌలు రైతులను పరిగణలో తీసుకోవడం లేదని విమర్శించారు. ఈ -పంట నమోదును మరో వారం రోజులు పొడిగించి కౌలురైతుల పండించిన పంటలను నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బ్యాంకుల నుండి పంట రుణాలు అందకపోవటం చేత నూటికి రెండు రూపాయలకు వడ్డీకి తీసుకువచ్చి పంటల పండిస్తున్నారని కనీసం పెట్టిన పెట్టుబడి కూడా రావటం లేదని,డాక్టర్ స్వామినాథన్ ఫార్ములా ప్రకారం మద్దతు ధరల ప్రకటించి చట్ట బద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు వైటి అంజనేయులు, నాగేశ్వరావు,ఆనందరావు,శ్రీను మరికొందరు రైతులు పాల్గొన్నారు.

## జిఎస్టీ తగ్గింపు ద్వారా వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం




పంగులూరు, మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం తగ్గించిన జిఎస్టి వలన సామాన్య ప్రజలకు, రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, వారి కొనుగోలు సామర్థ్యం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని పంగులూరు ఎంపీడీవో స్వరూప రాణి అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని తగ్గిన జీఎస్టీ వలన రైతులకు అంతే ప్రోత్సాహాల గురించి గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు . షాపులకు వెల్లి నిర్వాహకులకు పాంప్లెట్లు అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి మాట్లాడుతూ జూలై 1- 2017 ప్రవేశపెట్టిన వస్తువులు మరియు సేవల పన్ను సవరిస్తూ, ముఖ్యంగా సాధారణ ప్రజల మరియు రైతుల జీవితాన్ని మెరుగుపరచడంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సాదించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ మరియు దానికి సంబంధించిన యంత్రాలపై రేట్లు తగ్గించారని సవరించిన రేట్లు మరియు మినహాయింపులు సెప్టెంబర్ 22- 2025 నుండి అమరలోకి వచ్చాయని వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి తెలిపారు. రైతు ట్రాక్టర్లు జీఎస్టీ 12 % నుండి 5% కి, ట్రాక్టర్ టైర్లు విడిభాగాలు 12% నుండి 5% డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు పై %+రూ% 12% నుండి 5%,ట్రాక్టర్ పనిముట్లు, సూక్ష్మపోషకాలు, పంటకోత పరికరాలు మరియు వ్యవసాయ డ్రోన్‌లపై జీఎస్టీ 12% నుండి 5% వరకు తగ్గినట్లుగా తెలియజేశారు . ఆధునిక వ్యవసాయ పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించి వ్యవసాయ యాంత్రీకరణకు దోహదం పడుతుందన్నారు. . అనంతరం ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి సామాన్య ప్రజలకు, కిరాణా మరియు మందులతో దుకాణాల వారికి జీఎస్టీ పై అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో పంచాయతీ సెక్రెటరీ శ్రీ రాంబాబు , పంగులూరు వ్యవసాయ సహాయకులు మస్తాన్, శ్రావణి,ఏఈఓ రిబ్కా, ట్రాక్టర్ల యజమానులు రైతులు పాల్గొన్నారు.



## మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలందరూ దసరా పండుగను విజయవంతంగా ప్రశాంతంగా ఆనంద సంతోషాలతో జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు నాయకులకు ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలువుతున్నట్లు ప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకలదేవతా అమ్మవార్ల అనుగ్రహం ఆశీస్సులు కలిగి సుఖసంతోషాలతో పాడిపంటలు కలిగి ఉండాలని చెడుపై మంచిని విజయం సాధించినట్లు విజయదశమి పండుగను విజయవంతంగా జరుపుకోవాలని కోరుకుంటూ మండల ప్రజలకు టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులకు ఉద్యోగులకు ప్రతిఒక్కరికి విజయదశమి శుభాకాంక్షలు తెలుపున్నట్లు అన్నారు.

## అమ్మ ఆశ్రమానికి రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేత



మార్టూరు, మేజర్‌న్యూస్: పూనూరు గ్రామానికి చెందిన పావులూరి భార్గవరాయుడు ప్రవల్లిక దంపతులు వారి కుమారుడు పావులూరి దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక అమ్మ ఆశ్రమంకు రూ. 10వేలు తన స్నేహితుడు కొండిపర్తి నాగ ప్రసన్నాంజనేయులు ద్వారా అధ్యక్షులు గుంటుపల్లి చందుకు అందజేశారు. కుమారుని పుట్టిన రోజు సందర్భంగా ఆశ్రమానికి రూ. 10వేలు విరాళంగా అందించిన భార్గవ్ ప్రవల్లిక దంపతులకు చందు ధన్యవాదాలు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## పిల్లల ఎదుగుదలపై తల్లులు దృష్టి సారించాలి




వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లల పెరుగుదలపై తల్లులు దృష్టి సారించాలని వేమూరు సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృతవాణి అన్నారు.బుధవారం కాకర్లమూడి రెండవ అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో పోషక మాసోత్సవాల కార్యక్రమాలను అంగన్వాడీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో అంగన్వాడి కేంద్ర పరిధిలోనే 02 -34 నెలలు ఉన్న పిల్లలందరినీ ఎత్తు బరువులు పరిశీలించారు. సమావేశంలో అమృతవాణి మాట్లాడుతూ పిల్లలు వయసుకు తగ్గ బరువు వయసుకు తగ్గట్టు ఎత్తుకు తగ్గ బరువు పెరుగుతునారా లేదా అని తెలుసుకుని ఏవైనా తేడాలు ఉంటే పోషకాహార లోపాన్ని గుర్తించి తగిన పోషకాహారం అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహార పదార్థాల ను అంగన్వాడీలు ప్రదర్శనగా ఏర్పాటు చేసి గర్భవతులకు, తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం లో సూపర్వైజర్ అమృతవాణి,అంగనవాడి కార్యకర్తలు కృష్ణవేణి, గర్భవతులు, తల్లులు పాల్గొన్నారు.



## షిరిడి సాయిబాబాకు అన్నాభిషేకం

భట్టిప్రోలు, మేజర్న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నందు 107వ ఆరాధన ఉత్సవంలో భాగంగా పదవ రోజైన బుధవారం శ్రీ బాబా వారికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది.బాబా వారికి అభిషేకంను అన్నవరపు వెంకట సుబ్బారావు..అనిత లక్ష్మి,కోన గోపికృష్ణ..శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ, వంగర ఆనందకుమార్..లీలా తార కుమారి, మెడతాటి రూప ఫణీంద్ర,మద్దుల శివరామ సుబ్రహ్మణ్యం లక్ష్మీ ప్రియ దంపతులు నిర్వహించారు.రాత్రి 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల్లో జి రామమోహన్రావు శిష్యులైన పులికొండ దేవసేన ఆండాళ్లు, మానేపల్లి శశికళ,మోర్ల శ్రీనివాసరావు,జి ఓంకార శ్రీనివాస్ ల చే భక్తి సంగీత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమాలను దేవస్థాన అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు, ప్రధాన కార్యదర్శి మెంటా సాంబశివరావు, కోశాధికారి బూరెల కిరణ్ కుమార్, పాపారావు,జవ్వాది వెంకటేశ్వరరావు,0 కొన్నిపాటే వెంకటేశ్వరరావు,పంచుమర్తి వెంకట పద్మావతి,కవుతరపు శశికళ,ఉల్లగుంట కోటేశ్వరి,శివ పార్వతి,గౌరీ,ఆత్మూరి సత్య వెంకట సుబ్బారావు,మరియు దేవస్థాన కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.




## రైతు సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట

అద్దంకి, మేజర్న్యూస్: రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వ్యవసాయ కార్పొరేషన్ డైరెక్టర్ నాగినేని రామకృష్ణ అన్నారు. సూపర్ జి.ఎస్.టి సూపర్ సేవింగ్ కార్యక్రమం లో భాగం గా వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నుండి ట్రాక్టర్లు, వ్యవసాయ యంత్ర పరికరాలు,డ్రోన్ లతో బంగ్లా రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ పేద,మధ్యతరగతి ప్రజల కోసం ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించి పేదలకు భారం తగ్గించిందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ జిఎస్టీ తగ్గింపుతో రైతు లకు అత్యధికంగా డ్రోన్లకు 13 శాతం , ట్రాక్టర్, వ్యవసాయయంత్ర పరికరా లు మరియు డ్రిప్ మరియు తుంపర సేద్య పరి కరాలుపై 7 శాతం జీఎస్టీ తగ్గింపు వచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎంపిడిఓ వరూ ధిని, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చింతా వెంకటేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్న్యూస్: ఒంగోలు పట్టణంలోని ఎస్పీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన ప్రకాశం జిల్లా సూపరిడెంట్ అప్ పోలీస్ వి.హర్షవర్ధన్ రాజు గారిని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గంలోని పలు అంశాల పై ఎస్పీతో చర్చించారు.

# జీఎస్టీ తగ్గింపు ప్రజలకు ప్రయోజనకరం





వేమూరు (భట్టిప్రోలు) మేజర్న్యూస్: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన జీఎస్టీ తగ్గింపుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు 8 వేల కోట్ల పైగా లబ్ధి చేకూరుతుందని రాష్ట్ర మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు తెలిపారు.సూపర్ జీఎస్టీ..సూపర్ సేవింగ్స్ అవగాహన సదస్సును మంగళవారం నియోజక వర్గ కేంద్రమైన వేమూరులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ రోజువారి ఉపయోగించే చాలా వస్తువులపై జిఎస్టి మినహాయింపు ఇవ్వటం జరిగిందన్నారు.తద్వారా ప్రజలకు నిత్యవసర వస్తువుల కొనుగోలుపై భారం తగ్గుతుందని డబ్బు ఆదా అవుతుందని వివరించారు. ముఖ్యంగా ప్రజల వాడే ఆరోగ్యపరమైన మందులపై పూర్తిగా జిఎస్టి రద్దు చేయడం జరిగిందన్నారు మహిళలు దీనిపై అవగాహన కలిగి ఉండాలని విజ్ఞప్తి చేశారు,రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో ఇచ్చిన అధికారాన్ని వమ్ము చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన చేస్తున్నాయని తెలియజేశారు.సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,టిడిపి నాయకులు జొన్నలగడ్డ విజయబాబు, వేమూరు పిఏసిఎస్ అధ్యక్షులు ఊసా రాజేష్, ఎంపీడీవో పి రవికుమార్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అమ్మిశెట్టి కిషోర్,మండల పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య,పార్టీ నాయకులు మన్నే పసి,వేల్పుల రవి ప్రసాద్,షేక్ అనీఫ్,దొప్పలపూడి సుధాకర్,వివిధ శాఖల అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పలువురికి పంపిణీ చేశారు.

## పంటలను కోల్పోయిన రైతులను ఆదుకోవాలి



భట్టిప్రోలు,మేజర్న్యూస్: కృష్ణమ్మ ఉగ్రరూపానికి వాణిజ్య పంటలను కోల్పోయిన రైతాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం బ్యారేజీ నుండి వరద నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో వేమూరు నియోజకవర్గంలోని కొల్లూరు,భట్టిప్రోలు మండలాల్లోని లంక గ్రామాల్లో నీటి మునిగిన వాణిజ్య పంటలను బుధవారం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు పంట పొలాల సందర్శించి పంటలు జరిగిన నష్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేయగా ఏపుగా పెరిగిన పంటలను దిగుబడులు అధికంగా వస్తాయని తమ కష్టాలు తీరుతాయని సంతోషంలో ఉండగా కృష్ణా నదికి వచ్చిన వరద నీరు పంటలను ముంచేత్తి రైతాంగానికి కన్నీటిని మిగిల్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎర్రగడ్డ వెంకటేశ్వరరావు,రైతు సంఘం నాయకులు జవ్వాది సాంబశివరావు, సిపిఐ రేపల్లె వేమూరు నియోజకవర్గాల కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, బండారు శ్రీనివాసరావు,చేతి వృత్తిదారుల సమైక్య సభ్యులు పి శ్రీనివాసరావు, లంక గ్రామాల రైతులు కొమ్మినేని శ్రీమన్నారాయణ,కొసిరాజు సతీష్, దినకర బాబు,వి.వెంకట్రావు,సుంకర సుమన్,దుర్గాప్రసాద్,కొండేటి బసవ పున్నయ్య, కె.గోపి తదితరులు పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



పామూరు, మేజర్ న్యూస్ : దసరా పండుగ పర్వదినం సందర్భంగా కనిగిరి ఏఎంసి మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ కనిగిరి నియోజ కవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, వారి కుటుంబ సభ్యులకు, నియోజకవర్గంలోని ప్రజలందరికీ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. జగన్మాత అయిన దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసునితో తొమ్మిది రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి జయాన్ని పొందిన సందర్భమున పదవరోజు ప్రజలంతా సంతోషముతో పండుగ జరుపుకునే విజయదశమి దసరా పండగ అని తెలిపారు. అదృష్టం, సంపదకు గుర్తుగా వస్తువులను శుభ్రం చేసి వాటిపై ప్రార్ధనలు చేస్తూ పూజిస్తారని, తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ అలంకార రూపాలలో భక్తులకు దర్శనం ఇచ్చి, దుర్గాదేవి కృపకు భక్తులు పాత్రులవుతారని ఈ విజయదశమి పండుగను నియోజకవర్గంలోని ప్రజలందరూ ఆనందంతో, అహల్లాదంగా జరుపుకోవాలని దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

## సూపర్ గిఫ్ట్ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం



నిజాంపట్నం, మేజర్న్యూస్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జీఎస్టీని నాలుగు స్లాబుల నుండి రెండు స్లాబులకు తగ్గించడం జరిగిందని దీనివల్ల అన్ని రంగాల అభివృద్ధితో పాటు ఎంతో మేలు జరుగుతుందని అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ తెలియజేశారు. ఈమెరకు బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో మత్స్యశాఖ మరియు అను బంధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జీఎస్టీ తగ్గించడం వల్ల మత్స్య రంగానికి గొప్ప ఊరట లభించింది 12, 18 శాతం ఉన్న జీఎస్టీ 5 శాతంకు తగ్గిందని తద్వారా పెట్టుబడులు వ్యాయం తగ్గుతుందన్నారు. వ్యవసాయ అధికారి చుక్కా విజయరాజు మాట్లాడుతూ ఈ జీఎస్టీ తగ్గటం వల్ల ట్రాక్టర్, వ్యవసాయ పనిముట్లు ఎరువులు, పురుగు మం దులు, విత్తనాలు పై 7 శాతం జీఎస్టీ తగ్గిందని తెలిపారు. కార్యక్రమంలో మత్స్యశాఖ జేడీ గాలి దేవుడు, జీఎస్టీ జిల్లా అధికారి కనికరెడ్డి, ఇంచార్జి ఎంపీడీవో కుమారస్వామి, ఏడి సైదా, ఎఫ్డిఓ కిషోర్ రెడ్డి, మోపిదేవి శ్రీనివాసరావు, భూశంకర్, నాయుడు నరసింహమూర్తి, ఇమ్రాన్‌ఖాన్, మడకముసలయ్య, వెటర్నరీ డాక్టర్ కరిముల్లా, పంచాయతీ కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు,ఆక్వా రైతులు, వ్యాపారస్తులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు




## ప్రజల మన్ననలు పొందుతున్న క్లాప్ మిత్రలు

నగరం, మేజర్న్యూస్: గ్రామాల్లో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ మిత్ర (క్లాప్ మిత్ర)లు చేస్తున్న సేవల ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారని స్థానిక ఎంపీడీఓ బి. శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నగరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద మండలంలో పనిచేస్తున్న 62 మంది క్లాప్ మిత్రలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ప్రతి రోజూ గ్రామాల్లో చెత్తను సేకరించే బాధ్యత వహిస్తూ, వీధుల్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను గుర్తుచేస్తారని, అలాంటి వారి ఆరోగ్య పరిరక్షణకై ఆరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు.




## అడవి జంతువులను చంపడం నేరం

గిద్దలూరు, మేజర్న్యూస్: డిప్యూటీ డైరెక్టర్ ప్రాజెక్ట్ టైగర్ గిద్దలూరు నిషా కుమారి ఐఎఫ్ఎస్, వారి ఆధ్వర్యం లో గుండ్లకమ్మ ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ పీవీ నరసింహా రావు వారి సిబ్బందితో కలిసి యెల్లుపల్ల, జయరామపురం, పుల్లలచెర్వు, రాచర్ల మరియు అన్నంపల్లి గ్రామాలాలో ని ప్రజలకు అడవి జంతువుల ను చంపడం చట్ట రిత్యా నేరం. ఈ నేరంలకు పలుపడిన వారికి 3 నుండి 7 సంవత్సరాలు వరకు జైలు శిక్ష మరియు జరిమాన విధించబడుతుంది, మీ బంగారు జీవితాలు సర్వ నాశనం ఐ పోతయీ అని తేలిపారు . కార్యక్రమంలో గుండ్లకమ్మ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పివి నరసింహారావు, డిప్యూటీ రేంజ్ అధికారులు బి ఎస్ వంశీ కృష్ణ కుమారి, ఓబురాయ్ రామయ్య బీట్ అధికారి మోతుకూరి. రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధులకు పెన్షన్లు పంపిణీ

కర్లపాలెం, మేజర్న్యూస్: శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో కర్లపాలెం మండలం ఎట్రావారి పాలెం గ్రామంలో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లును ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ చీరాల వెంకట లక్ష్మిలు ఇంటింటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ నాగిరెడ్డి పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ-పంట నమోదుకు అక్టోబర్ 10 తుది గడువు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని తుమ్మలచెరువు, మరియు, జగన్నాధపురం, గ్రామా లలో మండల వ్యవసాయ అధికారి పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి పి జ్యోష్ణ దేవి మాట్లాడుతూ ఖరీఫ్ 2025 ఈ పంట నమోదు అక్టోబర్ 10 న ముగుస్తుందని పేర్కొన్నారు. కాబట్టి రైతులు ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను, సాగు చేయకుం డా ఖాళీగా ఉన్న బీడు పొలాలను(ల్యాండ్ పార్సిల్) అన్ని గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా ఈపం టనమోదుచేయించు కోవాలని తెలిపారు. రైతులు తమ వంతు బాధ్య తగా వ్యవసాయ సహాయకుల



వద్దకు వెళ్లితప్ప నిసరిగా వారి పొలాలను నమోదు లోనికి తీసుకొని రావాలని ఆమె కోరారు. జీవో నెంబర్ 740 ప్రకారం నల్లబర్లీ పొగాకు సాగు చేపట్టకూడదని రైతులం దరికీ వివరించారు. రబీలో పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలైన సెనగ, మినుము, జొన్న, సోయచిక్కుడు, మొక్కజొన్న, బొబ్బర్లు, మొదలగు పంటలను సాగు చేసుకోవాలని తెలిపారు. పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు సాగుకరపత్రాలను రైతు లకు అందజే శారు. తుమ్మల చెరువు రైతు సేవ కేంద్రం నందు రైతులకి అవసరమైన యూరి యాను అందుబా టులో ఉం చామని అవసరమైన రైతులు వ్యవసాయశాఖ సిబ్బందిని సంప్రదించి యూరియాతీసుకోవాలని ఆమె సూచించారు. అనం తరం ఈక్రాప్,సూపర్వైజర్చెక్,రికార్డులను గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదు చేసిన పొలాలను ఆమె తనిఖీ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున, గ్రామ రైతులు పాల్గొన్నారు.



## వధువును ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలం లోని భీమవరం గ్రామం తెలుగుదేశం పార్టీ అధ్య క్షుడు జాజుల రవి కుమార్తె వివాహం సందర్భంగా భీ మవరం గ్రామంలో పెండ్లి కుమార్తె ఇంటి వద్ద బుధవారం జరిగిన నలుగు కార్యక్రమానికి విచ్చేసిన కందుకూరు నియోజ కవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పెండ్లి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## ఇబ్బందులున్నా ఒకటో తేదీ పెన్షన్

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వంకు ఎన్ని ఇబ్బందులు ఉన్న ఒకటవ తేదీనే వృద్ధులకు పెన్షన్లు అం దజేస్తుందని గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అన్నారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మరాజు ఆదేశాలతో కర్లపాలెం మండలం చింతాయపాలెం గ్రామంలో వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను గ్రామ సర్పంచ్ పీతా శ్రీనివాసరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రాయుడు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రజలకు వరం

దొనకొండ, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటినుంచి రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా అన్ని వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లను నాలుగు వేలకు పెంచి పేద ప్రజలకు వరంగా మార్చారని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు బుధవారం మండలంలోని గంగదేవిపల్లి గ్రామంలో పింఛన్ల కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ దర్శి నియోజకవర్గ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్సాగర్ దర్శి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నారపు శెట్టి పాపారావుతో కలిసి పాల్గొని ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది పేదల ప్రభుత్వం పేదల జీవితాల్లో వెలుగులు నింపే మంచి కూటమి ప్రభుత్వమని సంక్షేమ



పాలనలో అన్ని రంగాలను అభివృద్ధి చేస్తూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల ఆర్థిక సంక్షేమఅభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోడీ ఆంజనేయులు మాజీ మండల అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు. ఏఎంసి డైరెక్టర్ శృంగవరపు నాగ సుబ్బారెడ్డి, మన్నెం గాలయ్య, వివర్ల లక్ష్మీనారాయణ, ఏడుకొండలు, దుగ్గెంపూడి చెంచయ్య, కామేపల్లి చెంచయ్య, వేగినాటి అల్లూరయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ర్యాలీ

కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో జీఎస్టీ తగ్గింపుపై అవగాహన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించి కరపత్రంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాదా శ్రీనివాసరావు మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు వల్ల ముఖ్యంగా వ్యవసాయ పనిముట్లు, ద్విచక్ర వాహనాలు,కార్లు మొదలైన వస్తువుల ధరలు తగ్గి పేద ,మధ్య తరగతి ప్రజలకు భారం తగ్గుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ,జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మునిపల్లే చిన్న,గరిగంటి శ్రీనివాసరావు, మర్రి భవన్నారాయన,బిటీడీపి మండల అధ్యక్షులు వై సురేష్, బీసాబత్తుని నాగఅంజనేయులు,రాజశేఖర్,భవాని తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక ఆరోగ్యకేంద్రం వద్ద స్వస్త్ నారీ సశక్తి పరివార్

అద్దంకి, మేజర్‌న్యూస్: స్వస్త్ నార్ సశక్తి అభియాన్ పరివార్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద బుధవారం ఉచిత రక్తదాన శిబిరం, వైద్య శిబిరం నిర్వహించారు. అద్దంకి చుట్టుపక్కల గ్రామాల నుంచి 200 మంది రోగులు వివిధ సమస్యలతో బాధపడు తుండగా పరీక్షించుకున్నారు. సామాజిక ఆరోగ్యకేంద్రం కార్యనిర్వహణాధికారిణి డాక్టర్ వాహిలాచౌదరి నేతృత్వంలో డాక్టర్ పి. వెంకటకిరణ్, డాక్టర్ అనితాజ్యోతి, డాక్టర్ తేజ స్విని, డాక్టర్ సాయిప్రసాద్, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ప్రవంతి, డాక్టర్ సందీప్, డాక్టర్ హరిబాబు వైద్యసేవలు అందిం చారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పది మంది ఔత్సాహికులు రక్తదానం చేశారు. వారికి డాక్టర్ వాహిలా చౌదరి ఆధ్వర్యంలో ధృవీకరణ పత్రాలు అందించారు.

## పార్టీని బలోపేతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే కదిరి

కనిగిరి ,మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా వైసీపీ విస్తృత స్థాయి సమావేశం ఒంగోలు లోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పార్టీ బలోపేతానికి గ్రామ కమిటీలు మండల కమిటీలు ఎంతో కీలకమని అన్నారు.జగన్



మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాలంటే గ్రామస్థాయి నుండి కార్యకర్తలు బాగా కష్టపడి పనిచేయాలని సూచించారు.అనంతరం కారుమూరి నాగేశ్వర రావు జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.



## జీఎస్టీ సేవింగ్స్‌ను ప్రజలకు వివరించిన ఎంపిడివో

వెలిగండ్ల మేజర్ న్యూస్.. సూపర్ జీఎస్టీ సేవింగ్స్ పై మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా మండల పరిషత్ కార్యాలయ సిబ్బందితో కలిసి బుధవారం మండల కేంద్రమైన వెలిగండ్ల లోని ప్రజలకు వివరించారు ఎంపీడీవో మహబూబ్ భాష మాట్లాడుతూ రోజువారి మనం ఉపయోగించే వస్తువులపై కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం జరిగిందని పేద, మధ్య తరగతి వర్గాలకు ఇది మంచి అవకాశం అని తెలిపారు ప్రతి ఒక్కరూ చూసి వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కు సంబంధించిన పాంప్లెట్స్ ప్రజలకు, దుకాణదారులకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ బాషా, పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దసరా శుభాకాంక్షలు తెలిపిన గంగసాని

పామూరు, మేజర్‌న్యూస్: దసరా పండుగను పురస్క రించుకొని వైయస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, పామూరు మండల ఎంపీపీ, వైయస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు గంగసాని లక్ష్మి ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో సిరి సంపదలతో ఆనందంగా ఉండాలన్నారు. ప్రజలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ అందరికీ ఆనందాన్ని పంచాలన్నారు. ప్రజలందరూ శాంతియుతంగా ఆనందోత్సవాల మధ్య దసరా పండుగను జరుపుకోవాలన్నారు.

# లలితాదేవిగా త్రిముఖ దుర్గాదేవి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల సం దర్భంగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన లో పదవరోజు బుధవారం త్రిము ఖదుర్గాదేవిని శ్రీలలి తాదేవిగా అలంకరణ చేసి పూజలు నిర్వహి





ంచారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గభర్గలేశ్వరస్వామి, కాలభైరవేశ్వర స్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలకు దేవ స్థానం కార్యనిర్వాహ ణాధికారి డి.వంశీకృ ష్ణారెడ్డి, నిర్వాహకు లు(చైర్మన్)ముప్పాళ్ల శ్యామ సుంద రరాజు ఆధ్వర్యంలో దేవస్థానం అర్చ కులు పంచామృత అభిషేకం పూజలు నిర్వహి ంచి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన మండపం నందు త్రిముఖ దుర్గాదేవిని లలి తాదేవి అలంకరణ చేసి వివిధ హోమపూజలు నిర్వహించి పూర్ణాహుతి నిర్వహించి నైవేద్యం సమర్పించి హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా భైరవకోన దేవస్థానం ట్రస్టుబోర్డు మాజీచైర్మన్ కమ్మునేతి సుబ్బమ్మ వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేకపూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సం దర్భంగా దేవస్థానం ఇఓ వంశీకృష్ణారెడ్డి నిర్వా హకులు(చైర్మన్) ముప్పాళ్ల శ్యామసుందరరాజు మాట్లాడుతూ దసరా సందర్భంగా గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయదాతలు, అర్చకుల బృందం, సిబ్బంది, భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.



## ఆరుబయట మద్యం తాగితే కఠిన చర్యలు: ఎస్ఐ

సంతనూతలపాడు, మేజర్ న్యూస్ :ఆరుబయట ఎవరైనా మద్యం తాగితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోనున్నట్లు సంతనూతలపాడు సబ్ ఇన్స్పెక్టర్ వేజెండ్ల. అజయ్ బాబు హెచ్చరించారు. సంతనూతలపాడు, ఒంగోలు రహదారిలో ఎన్ఎస్పి కాలవ సమీప వెంచర్ వద్ద ఆరుబయట మద్యం తాగే ప్రదేశాల్లో మద్యం ఖాళీ గ్లాసులు, సీసాలు, తదితర వాటిని సబ్ ఇన్స్పెక్టర్ అజయ్ బాబు, పోలీస్ సిబ్బంది దగ్గం చేసి క్లీన్ చేశారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు దీనిని చేపట్టారు.

## భూములు పంచాలని తహసీల్దార్‌కు వినతి



పామూరు,మేజర్‌న్యూస్: మండలంలోని బొట్లగూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని బొంపెద్దిపాడు గ్రామంలోని 102 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని కోరుతూ తహసిల్దార్ ఆర్.వాసుదేవరావుకు బుధవారం వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ప్రభుత్వ భూమిని కొందరు భూస్వాములు తమకు రికార్డులు ఉన్నాయంటూ దొంగ పట్టాలు సృష్టించి భూమిని స్వాధీనం చేసుకున్నారన్నారని తాహసిల్దార్ కు తెలిపారు. వాటాల పంపకంలో విభేదములు రావడంతో భూమి వివాదం బయటకు వచ్చిందని తెలిపారు. గ్రామంలో సర్వేనెంబర్ 974 లో 172 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని ఆ బీడు భూమిని నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాల వారితోపాటు వెనుకబడిన నిరుపేదల ఓసిలకు కూడా కేటాయించి పట్టాల మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో తాహసిల్దార్ మాట్లాడుతూ భూమి రికార్డులు పరిశీలించి ప్రభుత్వ భూమి అయితే స్వాధీనం చేసుకొని భూమిలేని పేదలకు పంపిణీ చేసేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

## ఘనంగా అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం




మార్టూరు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం సందర్భంగా మార్టూరు ఎఫర్ట్ ఆఫీస్ పక్కన, విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు రావుల బాపయ్య, పోపూరి శివరామ కోటేశ్వరరావు రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు మాట్లాడుతూ రోటరీ అంటేనే సేవా, స్నేహం అనే నినాదంతో విశ్రాంతి ఉద్యోగుల అనుభవాలు ఈ సొసైటీ కి ఎంతో ఉపయోగకరమని మీరు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో జీవిస్తూ తోటి వారికి సహాయ సహకారాలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రోటరీ అధ్యక్షులు మాదాల సాంబశివరావు, కార్యదర్శి చెరుకూరి నాగేశ్వరరావు, కోశాధికారి గోనుగుంట్ల రవికుమార్, మాజీ అధ్యక్షులు జాస్తి సాంబశివరావు, మద్దుమాల కోటేశ్వరరావు, షేక్ ఖాజా హుస్సేన్, రోటేరియన్స్ చింతల సుబ్బారావు, చల్లగుండ్ల శ్రీనివాసరావు, మోటుపల్లి అంకయ్య, విశ్రాంతి ఉద్యోగులు రామారావు సూర్యనారాయణ సుబ్బారావు, ఇతర విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## వృద్ధులను గౌరవిద్దాం భవిష్యత్తుకు పునాది వేద్దాం



కనిగిరి, మేజర్‌న్యూస్: వృద్ధులను ప్రతీ ఒక్కరు గౌరవించాలని, వారి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. కనిగిరి పట్టణం లోని వాసవి వృద్ధుల ఆశ్రమంలో బుధవారం కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి. రూపశ్రీ నేతృత్వంలో మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వృద్ధుల ఆరోగ్యాన్ని కాపాడి, జీవిత చరమాంకంలో వారిని ప్రశాంతంగా ఉండేటట్లు చూడడమే ప్రపంచ వృద్ధుల దినోత్సవ ప్రధానలక్ష్యమని అన్నారు.వయో వృద్ధుల విజ్ఞానం, వారి అనుభవం నేటి తరానికి మార్గదర్శకమన్నారు. వారు ఎలాంటి ఒత్తిడికీ లోనవకుండా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఏదైనా సమస్య ఉంటే న్యాయసేవాధికార సంస్థ వారికి తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది పాశం పిచ్చయ్య,ఆశ్రమ నిర్వాహకులు రంగనాయకులు, పారా లీగల్ వాలంటీర్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ చైర్మన్ గధం శ్యామ్యూల్ గెర్షోమ్,కోఆర్డినేటర్ నవకుమార్, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలసిన గొట్టిపాటి లక్ష్మీ దంపతులు

దర్శి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. హర్షవర్ధన్ రాజు ని బుధవారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ – డాక్టర్ కడియాల లలిత్ సాగర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ దర్శి నియోజకవర్గంలోని పోలీస్ శాఖ పరంగా ఉన్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. మన కూటమి ప్రభుత్వంలో ప్రజలు స్వేచ్ఛగా ఆనందంగా జీవిస్తున్నారని ఇలా పెండ్లి పోలీసింగ్ కొనసాగించాలని డాక్టర్ లక్ష్మీ ఎస్పీని కోరారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సానుకూలంగా స్పందించి ఆయా సమస్యలపై దృష్టి సారించి ఫ్రెండ్లీ పోలీసింగ్ శాంతిభద్రతల





పరిరక్షణ ట్రాఫిక్ సమస్య సిబ్బంది కొరత పెండింగ్ కేసులు తదితర అంశాలపై తక్షణమే సమీక్షించి తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని డాక్టర్ లక్ష్మీ వివరించారు.

## ఘనంగా శరన్నవరాత్రి వేడుకలు





పంగులూరు, మేజర్ న్యూస్: మండలంలోని పలు గ్రామాల్లో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం మహర్నవమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రం పంగులూరు శ్రీ పార్వతి సమేత భీమ లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. పదవ రోజు మహిషాసుర మర్దిని అమ్మవారిగా పార్వతి అమ్మవారిని, త్రిసూలేశ్వరునిగా భీమ లింగేశ్వర స్వామిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.దేవస్థానం అర్చకులు చందలూరి సునీల్ శర్మ భీమలింగేశ్వర స్వామి వారికి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన పలు పూజలు నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో దండలుగా చేసి అమ్మవారిని అలంకరించారు. స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. నవరాత్రి ఉత్సవాలను ఆలయ చైర్మన్ జాగర్లమూడి బుచ్చయ్య, ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించి భక్తితో పూజలు నిర్వహిస్తున్నారు. భక్తులు ప్రతినిత్యం లలితా సహస్ర నామార్చన పఠిస్తూ అమ్మవారికి భజనలు చేస్తున్నారు. పూజ అనంతరం ప్రసాదాలు పంచిపెట్టారు.

## ఎస్పీ హర్షవర్ధన్‌రాజును కలిసిన కదిరి



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ను బుధవారం ప్రకాశం జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావుతో కలిసి కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఎమ్మెల్యే జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి,మాజీ మంత్రి వర్యులు మేరుగ నాగార్జున, ఎర్రగొండ పాలెం టి.చంద్రశేఖర్, ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు,మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానంద రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అన్నా రాంబాబు,కె.పి.నాగార్జున రెడ్డి, ఒంగోలు ఇంచార్జి చుండూరు రవి, కనిగిరి ఇంచార్జి డి నారాయణ, ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకరావు మాదిగ,స్టేట్ బూత్ వింగ్ ప్రెసిడెంట్ కాకుమాను రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ముప్పవరంలో పెన్షన్లు పంపిణీ చేసిన గరిమిడి జగన్

పంగులూరు, మేజర్ న్యూస్: దేశంలో ఏ రాష్ట్రంలో లేనంతగా పెన్షన్లను కూటమి ప్రభుత్వం అందజేస్తూ, పేద ప్రజలకు అండగా నిలుస్తుందని అద్దంకి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహన్రావు అన్నారు. ముప్పవరం గ్రామంలోని పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొని ఇంటింటికి వెళ్లి ఫింఛన్లను పంపిణీ చేశారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాల మేరకు ఇంటింటికి పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వానికి అందరూ అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏవో సుబ్బారెడ్డి, వీఆర్వో సుబ్బారావు



## డిపో లో డిజిటల్ పేమెంట్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

డిపో లో డిజిటల్ పేమెంట్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

కనిగిరి,మేజర్‌న్యూస్:ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఆధ్వర్యంలో నడపబడుచున్న పెట్రోల్ బంక్‌లో డిజిటల్ పేమెంట్స్ సదుపాయాన్ని బుధవారం స్థానిక ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజిటల్ లావాదేవీల ద్వారా ప్రజలకు పారదర్శక సేవలు అందుతాయని, నాణ్యమైన సేవలతో పాటు సులభమైన చెల్లింపులు కూడా సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం డిపో అభివృద్ధికి ప్రణాళికలో సిద్ధం చేస్తున్నామని అన్నారు. డిపో అధికారులతో శక్తీ శక్తి పథకం గురించి సమీక్షించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ డిజిటల్ చెల్లింపుల ద్వారా నగదు రహిత లావాదేవీలు పెరుగుతాయని, ప్రజలకు సౌకర్యం కలుగుతుందని తెలిపారు.అనంతరం వయోవృద్ధులకు దివ్యాంగులకు ఏర్పాటుచేసిన వీల్ చైర్స్ ను ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కూటమి నాయకులు ప్రజా ప్రతినిధులు, ఆర్.టి.సి అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన ఏఎంసి డైరెక్టర్



పొదిలి మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా 1వ తేదీనా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమును రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరుగుతుందని పొదిలి ఏఎంసీ డైరెక్టర్ రోళ్ళ శీను అన్నారు ,మార్కాపురం ఎమ్మెల్యే కందు నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం పొదిలి ఒక టవ సచివాలయంలో పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు వికలాంగులకు పింఛన్ పంపిణీ చేయటం సంతోషంగా ఉందని తెలిపారు.

## పెన్షన్ పంపిణీ చేసిన టిడిపి నాయకులు



పంగులూరు, మేజర్‌న్యూస్: వృద్ధులు వికలాంగులకు అండగా ఉండడం కోసం దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో అత్యధికంగా పింఛన్లు పంపిణీ చేస్తున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రావూరి రమేష్ అన్నారు. మండల కేంద్రము పంగులూరులోని పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని సచివాలయ సిబ్బందితో కలసి ఇంటింటికి పింఛన్ పంపిణీ చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, మహిళా పోలీస్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబంలో ఒకరోజు ముందే దసరా పండుగ





దొనకొండ, మేజర్‌న్యూస్: మండలంలోని గంగదేవి పల్లి గ్రామంలో బుధవారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్‌తో కలిసి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ... మన కూటమి ప్రభుత్వంలో క్రమం తప్పకుండా ఒకటవ తేదీ పెన్షన్లను ఇంటింటికి అందజేస్తున్నాం. ప్రతి కుటుంబంలో ఆనందాన్ని చూస్తున్నాం నేడు మరో ప్రత్యేకత ఉంది పెన్షన్లతో పాటు జీఎస్టీ తగ్గడంతో ప్రతి కుటుంబ అవసరాలకు వాడుకునే వస్తువుల ధరలు తగ్గాయి. విద్యుత్ ఛార్జీలు తగ్గించుకుంటున్నాం. చరిత్రలో ఏ ప్రభుత్వం చేయని మంచి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపడుతుందని గర్వంగా చెప్పుకోగలుగుతున్నాం. ఎక్కడైనా పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించిన చరిత్ర ఉందా అని అడుగుతున్నాం. సంక్షేమ అభివృద్ధి రెండు కళ్ళ వలె మన ప్రభుత్వం ముందుకు తీసుకు వెళుతుంది మన ప్రభుత్వం. ప్రతి సంవత్సరం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం మెగా డీఎస్సీ ద్వారా 16000 మందికి ఉపాధ్యాయ పోస్టుల భర్తీ. ప్రత్యేక డీఎస్సీ పెడతామని మన ప్రభుత్వం ప్రకటన నిరుద్యోగ యువతకు పోరాటనిచ్చిందన్నారు. గత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి బటన్ లను నొక్కి దోచుకున్నారే తప్ప ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమం లో దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు మోడీ ఆంజనేయులు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, టిడిపి సీనియర్ నాయకులు చెంచయ్య, గంగదేవి పల్లి గ్రామ టిడిపి నాయకులు, నియోజకవర్గం లోని వివిధ హొదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, నీటిసంగం అధ్యక్షులు, సొసైటీ బ్యాంక్ చైర్మన్లు, క్లస్టర్/యూనిట్/బూత్ ఇంచార్జిలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## మహిషాసురమర్దని అవతారంలో దుర్గాదేవి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పాళ్ళపాడు గ్రామంలో మూడు వాగుల కూడలిలో వెలసిన బాల త్రిపుర సుందరి సంగమేశ్వర ఆలయంలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ప్రత్యేకంగా దుర్గా దేవిని తొమ్మిది రోజులు అన్ని అవతారాలతో అలంకరించి గ్రామ ప్రజలకు ప్రత్యేక దర్శనం ఇచ్చిన దుర్గాదేవికి గ్రామస్తులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివాలయంలో నిత్య పూజారిగా పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ పూజలు నిర్వహిస్తు గ్రామ ప్రజలకు ప్రత్యేకంగా వారి సొంత నిధులతో, గ్రామస్తుల సహకారంతో వైభవంగా అమ్మవారికి పూజలు నిర్వహించారు గత కొన్ని నెలల నుంచి ప్రతి రోజు శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గ్రామంలోని అందరికీ అందుబాటులో ఉంటూ పూజారి పాపరాజు సుబ్రహ్మణ్య శర్మ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందిస్తూ గ్రామం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరుగుతుంది. గ్రామం నుంచి కాకుండా మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు వస్తున్నారు.



## జీఎస్టీపై అవగాహన ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నుండి పట్టణంలోని రథం బజారు వరకు జీఎస్టీ సంస్కరణల అవగాహన ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వ్యాపారస్తుల వద్దకు వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రతి షాపు బయట జీఎస్టీ తగ్గింపు బోర్డును అమర్చాలని ఎమ్మెల్యే తెలియజేశారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రతి ఒక్కరికి మేలు జరుగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంఛార్జ్ సంయుక్త కలెక్టర్ డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంత శివ సామిరెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, బిజెపి బాపట్ల పట్టణ అధ్యక్షుడు బాల నారాయణ, జనసైనికులు అంజనేష్ మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం 95శాతం పూజ చేసినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో ఎంవి నరసింహరమణమూర్తి పేర్కొన్నారు. మండల పరిధిలోని 15 సచివాలయ పరిధిలో సిబ్బందిచే ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు ఇన్చార్జ్ ఎంపీడీవో తెలిపారు.

## పింఛన్లు పంపిణీలో వెంగయ్య

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండలం లోని చెర్లోపల్లె పంచాయతీ పరిధిలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్రప్రభుత్వ కనీసవేతనాల సలహామండలి సభ్యులు, మండలపరిషత్ టిడిపి ఫ్లోర్ లీడర్ డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య),పంచాయతీ సర్పంచ్ కామనబోయిన రమణ మ్మ వెంకటస్వామి పాల్గొన్నారు.ఈసందర్భంగా పలువురు లబ్దిదారులకు పింఛన్లు అందజేసి అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభి వృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా పనిచేస్తూ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చి ప్రజాప్రభుత్వంగా నిలిచినట్లు వెంగయ్య అన్నారు.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు

**- ముత్యాల భారతినారాయణరెడ్డి**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విజయదశమి పండుగను పురస్కరించుకుని మండల ప్రజలందరికీ నాయకులకు అభిమానులకు అదేవిధంగా అయ్యలూరివారిపల్లె గ్రామపంచాయతీ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అయ్యలూరివారిపల్లె సర్పంచ్,వైసీపీ జిల్లా ప్రధానకార్యదర్శి ముత్యాల భారతినారాయణరెడ్డి అన్నారు.ఈసందర్భంగా భారతినారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సకలదేవతల ఆశీస్సులు అందించి పాడిపంటలు సిరిసంపదలు కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రజలు ప్రశాంతంగా పండుగ జరుపుకోవాలని దేవీఅనుగ్రహం పొంది విజయాలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలకు హృదయపూర్వక విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ముత్యాల భారతినారాయణరెడ్డి అన్నారు.

## వాడిగా సామాజిక తనిఖీ ప్రజావేదిక



చిన్నగంజాం, మేజర్‌న్యూస్: మండలంలోని 12 గ్రామపంచాయతీల్లో ఉపాధిహామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపిడిఓ ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో 17వ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ప్రజావేదికలో ఏపిడి సింగయ్య హాజరై రికార్డులను పరిశీలించారు.మండలంలో 2024-2025 మార్చి వరకు రూ.13 కోట్ల33 లక్షల ఖర్చుతో వివిధ రకాల పనులు చేసినట్లు అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ 21నుండి 29 వరకు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల అమలు లో వాస్తవాలను వెలుగులోకి తెచ్చేందుకు డీఆర్పీలు, ఎస్ఆర్పీలు, వీఎస్‌లు గ్రామాల్లో పనులను తనిఖీ చేశారు. మండలంలోని 12 పంచాయతీల పరిధిలో ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద సుమారు రూ.13.33కోట్ల మేర చెల్లింపులు జరిగినట్లు రికార్డులు దాఖలయ్యాయి. వాస్తవాలు నిర్ధారించడానికి జరిగిన సామాజిక తనిఖీల్లో కొందరు ఉద్యోగులు నిబద్ధతతో పనిచేశారు. వారి తనిఖీలో కొన్ని గ్రామాల్లో చేయ్యని పనులు చేయనట్లు, ఆయా పనులకు దొంగ మస్టర్లు తయారు చేసినట్లు,కొలతలు తేడా వున్నట్లు, ఉద్యోగులకు,చనిపోయిన వాళ్ళకు నకిలీమస్టర్లు వేసినట్లు వెల్లడైంది. మండలంలో కడవకుదురు నందు జరిగిన ఉపాధి పనుల్లో లక్షలాది రూపాయల మేర అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీల్లో వెలుగుచూసినట్లు సిబ్బంది అంచనాకు వచ్చినట్లు సమాచారం.ఇ కార్యక్ర మంలో పిఎమ్ పి. ఈశ్వరరావు,ఎస్.అర్.పి.ఎమ్ నాగరాజు, ఎపిడిఓ ధనలక్ష్మి,ఎపిఓ లక్ష్మీ కుమారి,పిఆర్ ఎఈ దాసు,ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల కమిషన్ పని విధానంపై అవగాహన

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అకుమల్ల రహీమ్ అధ్యక్షతన గిద్దలూరు పట్టణంలోని ఖాదర్ వలీ దర్గా ఆవరణంలో హాల్ నందు ఎన్నికల కమిషన్ పనితీరుపైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎం.రామకృష్ణారెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొతారపు ప్రసాద్, డాక్టర్ భూమా నరసింహారెడ్డి వేణుగోపాల్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ గుడిసె మహబూబ్ బాషా జిల్లా కోకన్వీనర్ జఫ్రూలా ఖాన్, పట్టన్ ఖాదర్ ఖాన్, షైక్ మస్తాన్ వలి, పీక్కిలి రమణ, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలో టిడిపి నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమానికి రాష్ట్రాభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మండల టీడీపీ అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు పలువురు నాయకులు అన్నారు. బుధవారం మండలకేంద్రమైన సిఎస్ పురం పంచాయతీలో యన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, మన్నేపల్లి శ్రీనివాసులు, సర్పంచ్ శ్రీరాం పద్మావతి, పట్టణ అధ్యక్షుడు బత్తుల వెంకటాద్రి, రేనాటి వెంకటేశ్వర్లు(ఆర్.వి), జె.లక్ష్మీదేవి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్య కర్తలు, పింఛను లబ్దిదారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు మద్యం, మాంస విక్రయాలు నిషేధం



బాపట్ల, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 2 (గాంధీ జయంతి) సందర్భంగా బాపట్ల పురపాలక సంఘం పరిధిలో నాన్ వెజ్ (మాంసం, చేపలు, చికెన్ మొదలైనవి) అమ్మకాలు పూర్తిగా నిషేధమని కమిషనర్ జి.రఘునాథ రెడ్డి బుధవారం ప్రకటించారు. నిబంధనలను ఉల్లంఘించి నాన్ వెజ్ విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడునుబాపట్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని నాన్ వెజ్ విక్రేతలు ఈ ఆదేశాలను కచ్చితంగా పాటించాలన్నారు. నిషేధం అమలుని ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు పర్యవేక్షణ చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## నలుగురు జూదరులు అరెస్ట్

కనిగిరి,మేజర్ న్యూస్ :పట్టణంలోని టకారి పాలెం కొండ వద్ద పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను కనిగిరి ఎస్సై టి శ్రీరామ్ తన సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 12,840 రూపాయల నగదు స్వాధీనం చేసుకొన్నారు .నలుగురు జూదరులను కనిగిరి కోర్టులో హాజరు పడుతున్నట్లు ఎస్సై తెలిపారు.